జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం, ఏప్రిల్ 11, 2024 పేజీలు : 10

## మాది ప్రజా పాలన ప్రభుత్వం

- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) : తమది ప్రజా పాలన ప్రభుత్వమని, ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుతామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు అంజన్న క్షేత్రంలో విశేష పూజలు నిర్వహించారు. అత్యంత బలవంతుడిగా ధైర్యం ఇచ్చే కొండగట్టు అంజన్న ఆశీర్వాదం తీసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు నుండి మిగతా 2లో..



# ఆలస్యంతో నష్టం!?

### తక్కువ సమయం.. ప్రచారం దూరం..

- అభ్యర్థి ప్రకటన మరింత ఆలస్యం?
- 13న ఫైనల్. ఢిల్లీలో మకాం వేసిన ఆశావాహులు
- ఖర్గేతో సీఎం,పొన్నం పలు మార్లు చర్చలు
- కరీంనగర్ లో వెలిచాల వర్సెస్ అలిగిరెడ్డి

ప్రజాజ్యోతి బ్యూరో, కరీంనగర్

కరీంనగర్ పార్లమెంట్ లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు అనేది వరకు అధిష్టానం ఇప్పటి వరకు తేల్చలేకపోయింది. ఫలితంగా ప్రచారంలో అధికార పార్టీ వెనుకంజలో ఉందని చెప్పవచ్చు. 15 రోజులుగా టీఆర్ఎస్, అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, బీఆర్ఎస్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ లు ప్రచారంలో ఒకరి కంటే ఒకరు పై స్థాయిలో ప్రజల్లోకి చొచ్చుకుని పోతున్నారు. అధికార కాంగ్రెస్ లో మాత్రం అభ్యర్థి ని ఖరారు చేయలేదు. అభ్యర్థి ఎంపిక మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. అభ్యర్థి ఎంపిక విషయంలో గత కొంత కాలంగా ముసలం కొనసాగుతుంది. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రేసులో మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, వెలిశాల రాజేంద్ర రావులు పోటీలో ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తును పణంగా పెట్టి పొన్నం ప్రభాకర్ కోసం పదవి త్యాగం చేశారు. ఎమ్మెల్యేగా,పొన్నం గెలుపు కోసం ఎనలేని కృషి చేశారు. హుస్నాబాద్ మిగతా 2లో..

## పక్కా ప్రణాళికతో త్రాగు నీటి సరఫరా చేపట్టాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

- త్రాగునీటి సరఫరా ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలి
- నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు
- పాఠశాలలో మౌళిక వసతుల పనులు పూర్తి చేయాలి
- ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బల నియంత్రణ చర్యలు చేపట్టాలి
- కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

2లో..





# ఆలస్యంతో నష్టం!?

(మొదటిపేజీ తరువాయి)

హుజురాబాద్ నియోజకవర్గాలలో ప్రవీణ్ రెడ్డి బలమైన రాజకీయ బలం ఉంది. ప్రవీణ్ రెడ్డి కి ఎంపీ గా గెలిసే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. అదే కోణంలో మాజీ ఎమ్మెల్యే దివంగత జగపతిరావు కుమారుడు రాజేంద్ర రావుకు ఎంపీ టిక్కెట్ ఇవ్వాలని కాంగ్రెస్ లో ఒక వర్గం అధిష్టానం దృష్టికి తీసుకెళ్లింది. కరీంనగర్ లో రావు సామాజిక వర్గంలో బలమైన ఓటు బ్యాంకు ఉన్న నాయకుడిగా పేరుంది. మొదటినుంచి కరీంనగర్ ఎంపీ టికెట్ ఇవ్వాలని రాజేందర్ రావు బీస్మించుకుని అధిష్టానం వద్ద కూర్చున్నాడు బిజెపి,టిఆర్ఎస్ అభ్యర్థులపై గెలిచి పార్లమెంట్ లో అడుగుపెడతానని చెప్పుకొచ్చాడు. అయితే వీరిద్దరిలో ఎవరికి ఎంపీ టికెట్ ఇవ్వాలి అనేది కాంగ్రెస్ అధిష్ఠానికి తల నొప్పిగా మారింది. కరీంనగర్,వేములవాడ, సిరిసిల్ల చొప్పదండి నియోజకవర్గాల్లో వెలిచాల కు మంచి బలమైన నాయకుడిగా ఉన్న నేపథ్యంలో తనకే ఎంపీ టికెట్ ఇవాలని రాజేందర్ రావు పట్టు పడుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హామీ మేరకు టికెట్ ఇవ్వాలని అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి బలంగా అధిష్టానంతో గట్టి పట్టు పడుతున్నారు. టికెట్ విషయం లోనూ సీఎం రేవంత్ రెడ్డి కూడా అలిగిరెడ్డి వైపే ముగ్గు చూపుతున్నట్టు సమాచారం. ఇప్పటివరకు కూడా అభ్యర్థి పేరును ప్రకటించకపోవడంపై కాంగ్రెస్ వర్గంలో ముసలం నెలకొంది. ఇటీవల జరిగిన నామినేటెడ్ పదవుల్లోనూ అన్యాయం జరిగిందని కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్న విషయం మనకు తెలిసింది. ఇటీవల కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కాంగ్రెస్ లోకి వస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఎంపీ టికెట్ గంగులకే వస్తుందని ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాన్ని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కొట్టి పడేశారు. తన పై వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని కొట్టిపడేశాడు. ఇది తనపై జరుగుతున్న ప్రచారం అని అన్నారు. తాను బిఆర్ ఎస్ ను వదిలిపోయేది లేదని తేల్చిచెప్పారు. ఇదంతా ఓ కట్టు కథ అని చెప్పుకొచ్చారు. దీంతో మళ్లీ తెరపైకి రాజేందర్ రావ్, ప్రవీణ్ రెడ్డి పేర్లు మాత్రమే కనిపిస్తున్నాయి. ఇద్దరిలో ఎవరికి ఎంపీ టికెట్ ఇవ్వాలనే సంఘర్షణలో కాంగ్రెస్ అధిష్టానం ఉంది. ప్రధానంగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం లో రెడ్డి రావుల సామాజిక వర్గాల్లో గట్టి పోటి నెలకొంది. రావు సామాజిక వర్గానికి టికెట్ ఇస్తే ఎలా? రెడ్డి సామాజిక వర్గానికి టికెట్ ఇస్తే ఎలా? అనేది చర్చనీయాంసంగా మారింది. రెడ్డి, రావు సమాజక వర్గాలకు కూడా బలమైన ఓటు బ్యాంకు ఉంది. గతంలో రావు సామాజిక వర్గానికి చెందిన వారే కరీంనగర్ నుంచి ఎంపీగా ఎక్కువ కాలం ప్రాతినిధ్యం వహించిన వారున్నారు. చొక్కా రావు, ఆనంద రావు, విద్యాసాగర్ రావు, ఎమ్మెస్సార్, వినోద్ కుమార్ లు ఎంపీ లు రానించిన వారిలో ఉన్నారు. రావు సామాజిక వర్గానికి ఎంపీ టికెట్ ఇస్తే గెలిసే అవకాశాలు ఉన్నట్లు పలువురు భావిస్తున్నారు. ఈసారీ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ప్రవీణ్ రెడ్డి కే టికెట్ ఇవ్వాలని ఒక వర్గం భావిస్తోంది. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి ఎంపిక విషయం లో సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గేలు రెండుసార్లు ఢిల్లీలో సమాలోచనలు చేశారు. కరీంనగర్ ఎంపీ టికెట్ విషయంపై చర్చలు జరిపినట్టు సమాచారం. అయితే ఎవరికి ఇవ్వాలని ఫైనల్ నిర్ణయానికి రాలేకపోయింది. ఈ నెల 13న సాయంత్రం కల్లా కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పేరును ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. అయితే మారిన రాజకీయ సమీకరణలో వెలిచాల రాజేందర్ రావు కే అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. రాజేంద్ర రావు కా.? లేక అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి కా ఇద్దరిలో ఎంపీ టికెట్ ఎవరికీ దక్కే అవకాశాలు ఉన్నాయో వేసి చూడాల్సిందే.









# మాది ప్రజా పాలన ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

గెలిపించాలని ఆ దేవుడిని ప్రార్థించామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాది ప్రజా పాలన ప్రభుత్వం.. ప్రజలకు సంబంధించి అనేక కార్యక్రమాలు చేపట్టాం.. ప్రజల దగ్గరకు వెళ్ళి కాంగ్రెస్ నీ గెలిపించాలని కార్యకర్తలు వెళ్లి అడగాలన్నారు. మేము నలుగురం ఎమ్మెల్యేల ఐక్యంగా అభ్యర్థి గెలుపుకు పని చేస్తాం..N2500 బూత్ లలో మెజారిటీ బూత్ లు గెలవాలి.. 5 సంవత్సరాలు బండి సంజయ్, 5 సంవత్సరాలు వినోద్ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారన్నారు. మీరు 5 సంవత్సరాల్లో ఏం చేశారో శ్వేత పత్రం రూపంలో ప్రజల ముందు ఉంచాలని కోరారు. మేము ఏం చేశామో ప్రజలకు చెబుతాం.. మీకు ఈ నియోజకవర్గం మీద ప్రేమ ఉంటే ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి.. గతంలో కేసిఆర్ కరీంనగర్ కి వచ్చినప్పుడు నేను పెద్ద యాగాలు చేసిన నేనే పెద్ద హిందువుని బొందుగల్లు అన్నారు.. దానిని అడ్డం పెట్టుకొని గెలిచావ్.. కొండగట్టుకి, వేములవాడకి బండి సంజయ్ ఏమైనా చేశావా అని ప్రశ్నించారు. బండి సంజయ్ రాముడి పోటో కాకుండా నువ్వు చేశావో చెప్పి ఓట్లు అడగు.. వినోద్ కుమార్ ఈ నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలి.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వడం తో పాటు గతంలో మేము ఇచ్చిన హామీలు కూడా అమలు చేశాం.. డబుల్ బెడ్రూమ్ ఇచ్చిన దగ్గర ఓట్లు అడగం ఇందిరమ్మ ఇల్లు నిచ్చిన దగ్గర మేము ఓట్లు అడుగుతామని అన్నారు. రైతు బంధు ఇచ్చిన దగ్గర మేము ఓట్లు అడుగుతాం.. ఇవ్వని దగ్గర మీరు ఓట్లు అడుక్కోవాలి.. కొత్తగా ఒకాయన మార్నింగ్ వాక్ స్టార్ట్ చేశారు.. గతంలో కారు కూడా దిగకపోయేదన్నారు. ఆయన మార్నింగ్ వాక్ చేస్తే 50 మంది కూడా లేరు..nకొండగట్టు బస్సు ప్రమాదం జరిగితే కేసీఆర్ ఒక్కసారైనా వచ్చారా.. ఆ కుటుంబాల ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్న ఆర్థిక సహకారం చేశారా... లిక్కర్ రాణి కొండగట్టు అంజన్న దగ్గర పెద్ద విగ్రహం పెడతామన్నారు..ఏమైంది.. మాట ఇచ్చి తప్పితే అంజన్న ఊకుంటారా.. జీవన్ రెడ్డి పోటీ చేస్తారని ఆలస్యం జరిగింది.. ఆయన కరీంనగర్ కాకుండా ఆయన నిజామాబాద్ వెళ్ళారని అన్నారు. పార్టీ నాయకత్వం అన్ని ఆలోచనలు చేసి ఇక్కడ అభ్యర్థిని ఎంపిక చేస్తుందన్నారు. అభ్యర్థి ఇంకా ప్రకటన జరగకున్న మేము ప్రచారం ప్రారంభిస్తున్నామన్నారు. మేము ఇచ్చిన హామీలు అన్ని అమలు చేయాలంటే 17 ఎంపిలు గెలవాలి..అందులో కరీంనగర్ ఎంపీ కూడా గెలవాలన్నారు. బీజేపీతో డిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ లా ప్రతి బిల్లుకు మద్దతు ఇచ్చారన్నారు. కవితను అరెస్టు చేశామో బీజేపీ.. బిడ్డని అరెస్టు చేశారని సానుభూతితో ఓట్లడగాలని కేసిఆర్ చూస్తున్నారన్నారు. 7 నియోజకవర్గాల్లో ప్రతి మండలానికి వచ్చి ప్రచారం చేస్తామని అన్నారు. ఇప్పటికే శాసన సభ్యులుగా గెలిపించారు.. ఇప్పుడు పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. తరువాత మిమ్మల్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపిస్తామని అన్నారు. బండి సంజయ్, వినోద్ కుమార్, మీరు ప్రధాని మోడీ అభ్యర్థి..మధ్యలో రాముడు ఎందుకు వస్తున్నారన్నారు. మేము రాముడు భక్తుల ము కాదా.. మేము 17 న శ్రీ రాముడికి పూజలు చేయమా...? కిషన్ రెడ్డి కేసిఆర్ చెబితే అపాయింట్ అయ్యాడా...? బండి సంజయ్ అవినీతి చేస్తే అపాయింట్ అయ్యాడా...? వినోద్ కుమార్ ఇది నీ జిల్లా కాదు.. అనవసరంగా ఎమ్మెల్సీ , ఎమ్మెల్యే నో పదవి అడుక్కో.. ఇక్కడ నీకు 4 వ స్థానమే గతి.. బండి సంజయ్,వినోద్ కుమార్ మీరు పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న 5 సంవత్సరాల్లో ఏం చేశారో చెప్పిన తరువాతనే ఓట్లు అడగాలన్నారు. మా అందరి మాట..మీ అందరి మాట..ప్రజల మాట ఒకటే కాంగ్రెస్ అభ్యర్థి గెలవాలి.. కేంద్రంలో కూడా రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రజా పాలన రావాలి. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడడానికి రాహుల్ గాంధీ గారు యాత్ర చేస్తున్నారు.. కేసీఆర్ కి గురు బలం ఉంటే.. మాకు ప్రజా బలం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పక్కా ప్రణాళికతో త్రాగు నీటి సరఫరా చేపట్టాలి

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ -10: పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలనీ, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌళిక వసతుల ఏర్పాటుపై, వడదెబ్బ తగలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు జె.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, వేసవికాలం పూర్తి చేసుకొని వర్షాలు పడే వరకు త్రాగునీటి సరఫరా అంశంపై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో త్రాగునీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక , నీటి సరఫరా లో ఎదురవుతున్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలు, నీటి పునరుద్ధరణ వివరాలు తెలియజేయాలని అన్నారు. త్రాగునీటి సంబంధించి ప్రజలు ఎక్కడ ఆందోళనలు చేయాల్సిన అవసరం లేకుండా చూసుకోవాలని సీఎస్ తెలిపారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని, ఇటీవల సామాజిక మాధ్యమాల్లో, వార్తా పత్రికలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందుల గురించి వచ్చిన అంశాలను, వాటికి గల కారణాలు, ఆ సమస్యలను పరిష్కరించిన తీరు వివరాలను సీఎస్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి జిల్లాలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకమైన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, క్షేత్ర స్థాయిలో వచ్చే ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి రెగ్యులర్ ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని అన్నారు. పట్టణాలలో ఏర్పడిన నూతన కాలనీలు, టెయిల్ ఎండ్ ప్రాంతాలు త్రాగునీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని,పట్టణాలలో గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సిఎస్ పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని సీఎస్ పేర్కొన్నారు.వానాకాలం 2023-24 కు సంబంధించి సీ.ఎం.ఆర్. రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తి స్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సి.ఎం.ఆర్. రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు అంశాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధర పై పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు అంశంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే త్వరితగతిన సంబంధిత రైతుకు చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలకు కనీస మౌలిక సదుపాయాల ఏర్పాటు పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్ మేజర్ మరమ్మత్తులు తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు. వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వడ దెబ్బకు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించామని, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు అవసరమైన మేర అందుబాటు లో ఉంచామని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు హమాలీలను, రవాణా వ్యవస్థను సిద్ధం చేసుకున్నామని అన్నారు. పెద్దపల్లిలో త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వడదెబ్బ నియంత్రణకు పాటించాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు వినియోగంపై కళా ప్రదర్శనలు

వేములవాడ, ఏప్రిల్ 10, (ప్రజాజ్యోతి): భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రోరల్ పాటిస్పేషన్ (స్వీప్)కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై, ప్రతి ఒక్కరికి తమ ఓటు విలువను తెలిపే విధంగా, గ్రామీణ, పట్టణ ప్రాంత ఓటర్లకు చైతన్యం కల్పించడానికి మార్చి 17 నుండి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కలకారులచే ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా వేములవాడ పట్టణం 7వ వార్డు తిప్పాపూర్ బస్ స్టేషన్ లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆటపాటల ద్వారా కళా ప్రదర్శనను ప్రదర్శిస్తు ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు మన అందరి హక్కు అని, రాజ్యాంగం ద్వార కల్పించిన ఓటు హక్కును భారత దేశంలోనీ పౌరులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కళాకారులు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకొని, రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీమ్ లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పుదూరి సంజీవ్, అంతడుపుల ఝాన్సీ,అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష తదితరులు పాల్గొన్నారు.

## అమరులైన సింగరేణి కార్మికులకు స్తూపం నిర్మించాలి

**టి బి కే ఎస్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి**

గోదావరిఖని, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): సింగరేణి బొగ్గు బావులలో పనిచేస్తూ వివిధ ప్రమాదాలలో అమరులైన కార్మికులకు పెద్ద స్థూపం నిర్మించాలని టీబీజీకేఎస్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 150 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి అమరులైన కార్మికుల జ్ఞాపకార్థం స్థూపం లేకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.ఎంతో ఘనమైన చరిత్ర ఉన్న సింగరేణి బొగ్గు బాయిలలో బొగ్గు వెలికి తీసే క్రమంలో ఎంతోమంది తమ ప్రాణాలను పోగొట్టుకున్నారని, వారికి గుర్తుగా సింగరేణి రీజియన్ లో మే ఒకటి వరకు స్థలం కేటాయించాలని, భూమి పూజ చేసి స్తూపం నిర్మించి నివాళులర్పించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గోదావరిఖనిలో 7 ఎల్.ఇ.పి, 8ఎ గనులపై చిన్న స్థూపాలు గతంలో ఏర్పాటు చేసారనీ, వాటి మాదిరిగానే గోదావరిఖనిలో పెద్ద స్థూపం ఏర్పాటు చేయాలనీ అన్నారు. సింగరేణి బొగ్గు బాయిలో కార్మికులు చనిపోతే కార్మిక కుటుంబానికి సింగరేణి యాజమాన్యం ఇచ్చే బెనిఫిట్స్ బ్యాంకుల ద్వారా వచ్చే బెనిఫిట్స్ కంటే చాలా తక్కువగా వస్తున్నాయన్నారు. విదేశాల లో కార్మికుల గుర్తుగా అనేక స్తూపాలు ఏర్పాటు చేశారని, అదే మాదిరిగా ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు మాదాసు రామమూర్తి,నూనె కొమురయ్య,జాహెద్ పాషా,పర్లపల్లి రవి,రవీందర్,రాములు,శ్రీనివాస్ గౌడ్,శ్రీకాంత్ పాల్గొన్నారు.



# హుజురాబాద్‌లో చెల్లని రూపాయి మల్కాజ్గిరిలో చెల్లుతుందా

**అక్రమ ఆస్తులు కాపాడుకోవడం కోసం**
**మల్కాజిగిరి లో ఈటల పోటీ**
**రేవంత్ రెడ్డి పై సంచలన వ్యాఖ్యలు**
**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



జమ్మికుంట,ఏప్రిల్10( ప్రజా జ్యోతి): హుజరాబాద్ నియోజకవర్గంలో చెల్లని రూపాయి మల్కాజ్గిరి లో ఎలా చెల్లుతుంది అని ప్రజలు ఆలోచన చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మల్కాజ్గిరి పార్లమెంటులోని ఉమ్మడి ఘట్కేసర్ జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గం లో 20 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ కనీసం తట్టెడు మట్టి కూడా పోయలేదన్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఈటల రాజేందర్ కు ఎంతో అవకాశం ఇచ్చి తన సొంత మనిషిగా చూసుకున్నప్పటికీ కేసీఆర్ ని మోసం చేశాడని, దీంతోపాటు హుజురాబాద్, గజ్వేల్ ప్రజలను కూడా ఆయన మోసం చేశారని అన్నారు. ప్రస్తుతం మల్కాజిగిరి ప్రజలను మరోసారి మోసం చేసేందుకే ఈటెల ఇక్కడికి వచ్చారని అన్నారు. ప్రజలంతా తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. 20 సంవత్సరాలు హుజురాబాద్ ఎమ్మెల్యేగా ఉండి మంత్రిగా ఉండి నియోజకవర్గానికి ఏమీ చేయలేదని, అందుకే ప్రజలు ఓడించారని అన్నారు. రెండు చోట్ల ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ ఐదు సంవత్సరాలు కూడా పదవి లేకుండా ఉండలేకనే మరోసారి మల్కాజిగిరిలో ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యాడని అన్నారు. ఈటల ప్రజలకు సేవ చేసేందుకు పోటీ చేయడం లేదని అతని అక్రమ ఆస్తులు, భూములు కాపాడుకునేందుకే పోటీ చేస్తున్నారని అన్నారు. హుజురాబాద్ లో ఏనాడు కనీసం దేవుడు బొట్టు పెట్టుకోని ఈటల ఇక్కడికి వచ్చి దేవుని గుడి కట్టాలంటూ మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. మల్కాజ్గిరి సమస్యల కోసం బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి పార్లమెంటులో మాట్లాడతారని ఆయనను గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసిఆర్, కేటీఆర్ వి వెంట్రుక కూడా పీకలేరని మండి పడ్డారు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్ముడుపోయే వ్యక్తి అని నాకంటే బాగా ప్రజలకే తెలుసు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఐదు సంవత్సరాలుగా ఇదే మల్కాజిగిరి కి ఎంపీగా ఉండి ఏ రోజైనా మల్కాజిగిరి ప్రజలకు ముఖం చూపించాడా అని ఆయన ప్రశ్నించారు. బిజెపితో కుమ్మక్కై ఈటల రాజేందర్ ను గెలిపించేందుకే కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సునీత మహేందర్ రెడ్డిని మల్కాజ్గిరి అభ్యర్థిగా నిలబెట్టారని, ఆనాడు హుజురాబాద్ బై ఎలక్షన్ సమయంలో కూడా ఈటల రాజేందర్ దగ్గర 25 కోట్లు తీసుకొని ఈటల రాజేందర్ గెలుస్తాడని చెప్పారని అన్నారు. పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కేటీఆర్ చేసిన అభివృద్ధి చేశారా లేదా అని ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మల్కాజ్గిరి అభ్యర్థి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు

**అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు రాజన్న**

గోదావరిఖని, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాదన విధాల కు వ్యతిరేకంగా విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని అరుణోదయ సాంస్కృతికసమాఖ్య రాష్ట్ర నాయకులు బతుకుల రాజన్న పిలుపునిచ్చారు.బుధవారంగోదావరిఖని గాంధీ నగర్ లోని ఐ ఎఫ్ టి యు కార్యాలయంలోకులు సాంస్కృతిక ఉద్యమ శిఖరం దివంగత కానూరి వెంకటేశ్వరరావు 9వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కానూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం బతుకుల రాజన్న , సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఐ.కృష్ణ మాట్లాడుతూ కానూరీ వెంకటేశ్వరరావు1916 లో కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా కోడూరులో జన్మించారనిచిన్నతనం నుంచే అభ్యుదయ భావాలతో పోరాటాల్లోకి వచ్చారని, ఆయన తుది శ్వాస వరకు ప్రజల్లో తిరుగుతూ ప్రజల కష్టాలను బాధలను పాటల రూపంలో రాసి పాడి చైతన్య పరిచారని,1977 ఎమర్జెన్సీలో దేశం కోసం దున్నేవాడికి భూమి కావాలని పోరాడిన అమర వీరులు పొట్ల రామ నర్సయ్య, నీలం రామచంద్రయ్య లాంటి వాళ్ల జీవిత చరిత్రను బుర్రకథ రూపంలో రాసి పాడి ప్రజలకు వినిపించారని,1967 లో జరిగిన శ్రీకాకుళం రైతాంగ పోరాటంలో అమరులైన వారి చరిత్రను బుర్రకథ రూపంలో రచించి పాడి ప్రజలకు వివరించారని,శ్రీకాకుళంలోన చెందిన రక్తము ఏరులై ప్రవహించే కొండవాగులలోన అనే పాట పాడుతుంటే ప్రజలు కంటతడి పెట్టేవారని. వందలాది మంది కళాకారులను తయారు చేశారు.వేలాది గ్రామాల్లో తమ రచనల ద్వారా ప్రజలను చైతన్యం చేశారు. 1982నుంచి 1993 వరకు సాగిన సారా నిషేధ ఉద్యమం లో సారను బంద్ చేయాలనే ఉద్యమంలో ప్రజల బాధలను తెలుసుకొని పాటలు రాసి పాడారని,ప్రాణిగ్రాహి సుబ్బారావు అరుణోదయ నాగన్న, అరుణోదయ రామారావు లాంటి



ఎంతోమంది కళాకారులని తయారు చేశారని తెలిపారు.కానూరి 1940 ప్రజానాట్య మండలిని ఏర్పాటు చేసినప్పటి నుంచి తుది శ్వాస వరకు అరుణోదయ సంస్కృతిక సమాఖ్య ఉద్యమానికి రథ సారథిగా ఉన్నారన్నారు.కానూరి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, జిల్లా నాయకులు ఎడ్ల రవికుమార్, అరుణోదయ జిల్లా నాయకులు సిహెచ్ అబేద్నేగో,కాసర్ల మల్లేష్, జనగామ బానేష్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ధర్మేందర్, నాయకులు రామ్ కి, శ్రీకాంత్, రాజు, సాంబయ్య, కాంపెల్లి మల్లేష్ పాల్గొన్నారు.

# ఇల్లందకుంటలో నిత్య ఆన్నదాన సత్రం ఏర్పాటు

**ఆర్యవైశ్య సంస్థాన్ ఆధ్వర్యంలో నిత్య ఆన్నసత్రం**
**శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కి వివిధ**
**ప్రాంతాల నుండి ఆర్యవైశ్యులు**
**నిత్య ఆన్నసత్రం ఏర్పాటు పై పలువురి**
**ప్రముఖుల అభినందన**





జమ్మికుంట, ఏప్రిల్10( ప్రజా జ్యోతి): అపర భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే ఆర్యవైశ్య భక్తుల సౌకర్యార్థం ఇల్లందకుంట మండల కేంద్రంలో నూతన ఆర్యవైశ్య సత్రాన్ని సంఘ సభ్యుల అధ్యక్షతన ఘనంగా స్థానిక తహశీల్దార్ రాణి ఆలయ ఈవో కె సుధాకర్ లు ప్రారంభించారు...ఈ సందర్భంగా తహశీల్దార్ రాణి ఆలయ ఈవో కె సుధాకర్ లు మాట్లాడుతూ ఇల్లందకుంట దేవస్థానంలో మొట్ట మొదటి సారిగా నిత్య అన్నసత్రం ఆర్య వైశ్యుల కోసం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు...అనంతరం ఆర్యవైశ్య సంస్థాన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి ఇల్లందకుంట,జమ్మికుంట మండల ఆర్యవైశ్యులు కాకుండా రాష్ట్ర నలుమూలలా నుండి కూడా ఆర్యవైశ్య భక్తులు మొక్కులు చెల్లించుకొనుటకు వస్తున్నారని,వారి సౌకర్యం కోసం ఆర్యవైశ్యులు అందరం కలిసి సేవ చేయాలనే సంకల్పంతో ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆర్యవైశ్య సత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఎలుగూరి రమేష్, అధ్యక్షులు కాసం నాగరాజు, ఉపాధ్యక్షులు చిదురాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సుద్దాల శ్రీనివాస్, కోశాధికారి దొడ్డ వెంకటేశ్వర్లు, ఆర్గనైజర్ సుదం సత్యం, సలహాదారుడు కంభంపాటి శివ శంకర్, ఉపాధ్యక్షులు గుండ శ్రీనివాస్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ రేణికుంట రాజు, సేవా సంస్థాన్ ఫౌండర్స్ బజ్జూరి శ్రీనివాస్, గుడివాడ వెంకట సతీష్, కండెం వేణు, సుమారు 30 మంది సేవా సంస్థాన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సకల జనుల హితం కొరకు శ్రీ సురా బాండేశ్వర దేవాలయంలో హోమం

మంథని,ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): ఇంటింటికి భవద్గీత బుధవారం రోజున మంథనిలో పవిత్ర గోదావరి నది ఒడ్డున గల శ్రీ సురభామేశ్వర దేవాలయంలో క్రోధీనామ సంవత్సరాన్ని పురస్కరించుకొని సకల జనుల హితం కొరకు లోక కళ్యాణార్థమై హోమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రవచనకర్త దేశ విదేశాలలో ప్రతినిత్యం సనాతన హిందూ ధర్మం గూర్చి ప్రచారం చేస్తూ మీడియా ఛానల్ చర్చ వేదికలలో తన వానిని గట్టిగా వినిపిస్తూ కాశీలో జగద్గురు శంకరాచార్య యొక్క జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పలు యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్లు పొంది ఆదిశంకరాచార్యులు పీఠాధిపతి విధిశేఖర చంద్రశేఖర భారతి పురస్కార గ్రహీత అఖిలభారత ఆదిశంకరాచార్యుల వారి భక్త సమాజం అధ్యక్షులు శ్రీనివాస బంగారయ్య శర్మ ఈ కార్యక్రమంలో పాల్గొని మంథని మంత్రపురిని దక్షిణ కాశీగా అభివర్ణించడం జరిగింది.





## నిరుపేద ముస్లింలకు దుస్తుల పంపిణీ

**టిజిపి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్**

జమ్మికుంట, ఏప్రిల్10( ప్రజా జ్యోతి): రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని ప్రభు ఆర్ట్స్ గ్యాలరీలో బుధవారం నిరుపేద ముస్లిం సోదరులకు టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ సాంప్రదాయ నూతన దుస్తులను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ విభిన్న మతాల కలయికనే భారత దేశమని అభివర్ణిస్తూ, భారత దేశం లౌకిక దేశమని అన్నారు...భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గంలో తనకు ఉన్న సంపదలో నుండి ఈ సమాజానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నిరుపేదలకు సహాయ సహకారం అందిస్తూ హిందూ, ముస్లిం , క్రిస్మస్ పండుగలకు వారిలో ఉండే నిరుపేదలకు నూతన దుస్తులను అందజేస్తున్నట్లు తెలిపారు...డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గంలో పే బ్యాక్ చేస్తున్నానని అన్నారు..ప్రతి సంవత్సరం కూడా నిరుపేదలను ఎంపిక చేసి వారికి సాంప్రదాయ నూతన దుస్తులను అందజేయడం సంతోషకరమని అన్నారు...దేశ ప్రజలందరూ తమ ప్రాంతాలలో ఉన్నటువంటి నిరుపేద ముస్లింలకు రంజాన్ మాసం సందర్భంగా ఆదుకొని అండగా నిలవాలని కోరారు.

## రామాలయం నూతన కార్యవర్గం ఏర్పాటు



గంభీరావుపేట ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండలం రాజేశ్వరరావు కాలనీ గ్రామంలోని రామాలయంలో నిన్నటి రోజున శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గ అధ్యక్షులు పల్లపు నరేష్, ఉపాధ్యక్షులు గొల్లేని వెంకట్ నర్స్, క్యాషియర్ శివరాత్రి అశోక్, సలహాదారులు పీట్ల వెంకట్, వరికుప్పల రవి. సభ్యులు లక్ష్మణ్ కృష్ణ నాగయ్య వెంకట్ నర్సు రఘుపతి సాయిలు వెంకటి లను ఎన్నుకున్నారు.

### సమస్యలు పరిష్కరించకుండా ఓట్లు ఎలా అడుగుతారు

**మాజీ మంత్రిని నిలదీసిన సింగరేణి మహిళా కార్మికులు**

గోదావరిఖని, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) : మాజీ మంత్రి, బిఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు సింగరేణి బొగ్గు గనులపై చుక్కెదురైంది.బుధవారం ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఆయనకు ఆర్జీవన్ వన్ ఇంక్లైన్ లో మహిళ కార్మికుల నుంచి చేదు అనుభవం ఎదురైంది. బొగ్గు గనులలో పనిచేస్తున్న మహిళా కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, పదేళ్లపాటు అధికారంలో ఉన్న మీరు ఆ సమస్యలు ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల లో ఓటు వేయమని ఎలా అడుగుతారని నిలదీశారు. అధికారంలో ఉన్న సమయంలో ఏం చేశారో ఏం చేయలేదో తమకు తెలుసునని ఇప్పుడు మీరు కొత్తగా చెప్పేది ఏమీ లేదన్నారు.కార్మిక సమస్యలు పరిష్కరించకుండా మళ్ళీ ఓట్లు ఆడగటం లో ఆంతర్యం ఏమిటన్నారు. సర్ది చెప్పేందుకు టీబీజీకేఎస్ నాయకులు ప్రయత్నించినప్పటికీ మహిళా కార్మికులు వినలేదు. దీంతో చేసేదేమీ లేక మాజీ మంత్రి తోపాటు టీబీజీకేఎస్ నాయకులు ప్రచారం నుంచి వెనుదిరిగారు.



# ప్రజల కోసమే పని చేశా.. నా పక్షాన ప్రజలే ప్రశ్నించాలే

**లారీలు...క్వారీలు నాయన్నోళ్లు**
**ఆధారాలు చూపించాలే**
**నిరాధార ఆరోపణలు చేసి ప్రజల**
**నుంచి దూరం చేసిండ్లు**
**ప్రెస్‌మీట్‌లో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**



మంథని,ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదంలో ఒకసారి ఎమ్మెల్యేగా, మరోసారి జెడ్పీచైర్మన్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించానని, ఆనాడు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత హైదరాబాద్‌కు మకాం మార్చకుండా ఇక్కడే ఉంటూ ప్రజలతో కలిసి వారికి తనవంతు సేవలు అందించానని అన్నారు. ప్రజలకు సేవ చేయడాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాటి నుంచి మొన్నటి వరకు తనపై అసత్యపు ఆరోపణలు చేశారని అన్నారు. ఈ ప్రాంతంలో నడుస్తున్న ఇసుక క్వారీలన్నీ తనవేనని, లారీలన్నీ తనవేనని ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టారని అన్నారు.ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న క్వారీలే ఇప్పుడు నడుస్తున్నాయని, ఆనాడు ఇసుక క్వారీలు, ఇసుకకు సంబంధించి డబ్బులు ప్రభుత్వ ఖజానాకు చేరేవని, కానీ ఈనాడు అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని అన్నారు. ఇటీవలి కాలంలో భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్, కాటారం, మంథని, ముత్తారం మండలాల్లోని ఇసుక క్వారీల నుంచి అక్రమంగా తరలివెళ్లున్న అనేక లారీలను పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నారని ఆయన అన్నారు. అక్రమ ఇసుక రవాణా ఏ ప్రభుత్వం,ఎవరి హయాంలో జరుగుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఆనాడు తనపై అసత్య ప్రచారం చేశారని, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో తనపై చేసిన ఆరోపణలను ఎందుకు రుజువు చేయడం లేదని ప్రశ్నించారు. కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించి తనను దూరం చేయాలన్నదే కాంగ్రెస్ నాయకుల లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి అధికారం అప్పగిస్తే వంద రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా జెడ్పీ చైర్మన్‌గా తాను ఈ ప్రాంత ప్రజల కోసమే పనిచేశానని, మొట్టమొదటి బీసీ బిడ్డగా అవకాశం వస్తే ఈ ప్రాంతంలోనిపేదవర్గాలకు మేలు చేయాలని తాపత్రయపడ్డానని అన్నారు. నిరాధారమైన ఆరోపణలు చేసి ప్రజల నుంచి దూరం చేసిన కాంగ్రెస్సోళ్లను ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, మంథని నియోజకవర్గ ప్రజలు తన పక్షాన కాంగ్రెస్ నాయకులను ఆధారాలు చూపించాలని డిమాండ్ చేయాలన్నారు. ఇసుక క్వారీలు, లారీలో కోట్లు సంపాదిస్తున్నాడని, బదనాం చేశారని, కానీ మంత్రి అక్కడ, క్యాడర్ ఇక్కడ వసూళ్లు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 2018, 2023లో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ నాయకులు రాబోయే ఎన్నికల వరకు ఎదురు లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నారని, రాబోయే రోజులు మంథని నియోజకవర్గంలో ఎవరిని ఎదుగనీయకుండా చేయడంతో పాటు ఎదిగిన తనను ఖతం చేయాలని చూస్తున్నారని ఆయన వాపోయారు. తన గన్‌మెన్‌లు పోయిన వెంటనే తనపై దాడులు చేస్తారని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులై తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలని కాంగ్రెస్సోళ్లను ప్రశ్నించాలని ఆయన కోరారు.

# మానేరు పరివాహక ప్రాంతాన్ని కాపాడుకుంటాం

**ఇసుక రీచ్ లు బంద్ అయ్యేవరకు**
**పోరాటం ఆగదు**
**కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జడ్పిటిసి**
**మినుపాల స్వరూప ప్రకాశరావు**
**5 వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు**
**నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన**
**ప్రకాష్ రావు, అన్నయ్య గౌడ్**

సుల్తానాబాద్ ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి) గట్టపల్లి ఇసుక రీచ్ టెండర్ బంద్ అయ్యేవరకు పోరాటం ఆగదని గట్టేపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు అఖిలపక్ష సభ్యులు ,రైతులు అన్నారు. రిలే నిరాహార దీక్షలు ఐదవ రోజుకు చేరగా దీక్షలకు మద్దతుగా సుల్తానాబాద్ జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మినుపాల స్వరూప ప్రకాష్ రావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్పంచుల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడులు దీక్షలకు మద్దతుగా సంఘీభావం తెలిపి రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గట్టపల్లి ఇసుక రీచ్ వలన మానేరు పరివాహక ప్రాంతం పూర్తిగా ఎడారిగా మారిందని రైతులకు సాగునీరు అందక పంట పొలాలు సైతం ఎండిపోయాయని ముఖ్యంగా ప్రజలకు తాగునీటి కష్టాలు ఏర్పడి నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. టిఎస్ ఎండి, మైనింగ్ శాఖ నిర్లక్ష్య వైఖరి వలన రీ టెండర్ వచ్చాయని ఇక్కడి వాగు పరిస్థితులు అనుకూలంగా అధికారులు రిపోర్ట్ ఇవ్వడంతో రి టైండర్ వచ్చాయని, అధికారులు తప్పుడు నివేదిక అందించారని ఆవేదన వ్యక్తం చేశారు .ఇసుక రీచ్ బంద్ అయ్యేవరకు దీక్షలు కొనసాగుతాయని , అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆమరణ దీక్షకు కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దన్నాయక్ దామోదర్ రావు, ఎంపీటీసీ శీలం శంకర్, మాజీ సర్పంచులు నల్లవెల్లి రాజమౌళి, కోడి కనకయ్య, గుర్రం శ్రీనివాస్ రైతులు అఖిలపక్ష సభ్యులు పాల్గొన్నారు



# ఉత్తమ సేవలతో డాక్టరేట్ పొందిన గౌటి గణేష్

**శివసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి**


భీరావుపేట ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): గాడ్ సన్ హోలీ స్పిరిట్ థియోలాజికల్ అకాడెమీ ఆధ్వర్యంలో ప్రముఖ సామాజిక సేవకుడు రాజకీయ నాయకుడు ఉద్యమకారుడు శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు రాష్ట్ర అధికార ప్రతినిధి పలు రంగాలలో విశిష్ట సేవలు అందించి. కొవిడ్ సమయంలో ఆయన సేవా కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా చేస్తు పలువురి మన్ననలు పొందినటువంటి సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామ వాస్తవ్యుడైన డాక్టర్ గౌటి గణేష్ సిరిసిల్ల నియోజవర్గం నుండి రెండు పర్యాయాలు శివసేన పార్టీ నుండి ఎమ్మెల్యే గా పోటీ చేసిన డాక్టర్ గౌటే గణేష్ ఉత్తమసేవ అవార్డుల, మరియు టెక్సాస్, అమెరికా లో వున్న డేస్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ ద్వారా సోషల్ సర్వీస్ లో డాక్టరేట్ సర్టిఫికెట్ డాక్టర్, పి.అబ్దుల్ రెహ్మాన్ చేతుల మీదగా ప్రదానం చేశారు. వారు మాట్లాడుతూ ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ సికింద్రాబాద్ నుండి పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్, పి.అబ్దుల్ రెహ్మాన్, నేషనల్ కన్సుమర్ రైట్స్ కమీషన్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్. హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్, టి.ప్రసన్నకుమార్, గాడ్ సన్ హోలీ స్పిరిట్ థియోలాజికల్ అకాడెమీ చైర్మన్, ఆర్చ్ బిషప్,రైట్స్ రెవరెండ్,డాక్టర్. ఎం.వరప్రసాద్, ఛాన్స్ లర్, డాక్టర్. సి. హెచ్.స్టీవెన్ రాజ్. రిజిస్టర్. డాక్టర్. కె.మరియకుమర్. ప్రిన్సిపల్. డి. పి. రాజు. ఎగ్జామ్ కంట్రోలర్.& వైస్ చాన్సలర్, బిషప్.ప్రవీణ్ కుమార్. డా సుజన డా ప్రియాంక తెలంగాణ కోఆర్డినేటర్, డాక్టర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు

వేములవాడ, ఏప్రిల్ 10, (ప్రజాజ్యోతి): కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని సహాస్త్ర ఆసుపత్రిలో బుధవారం ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు బీపీ, థైరాయిడ్, షుగర్, తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. డాక్టర్ సాయి కృష్ణ రిపోర్టులను పరిశీలించి, తగు జాగ్రత్తలు చేశారు. అవసరం ఉన్న వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ గుర్రం కిరణ్, టెక్నీషియన్ బాలు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లక్ష్మీ రాజ్యం, క్యాంపు కోఆర్డినేటర్ కిరణ్, సహాస్త్ర ఆసుపత్రి మేనేజర్ ఎన్ సంతోష్ పాల్గొన్నారు.





# నేడు దేశవ్యాప్తంగా పవిత్ర రంజాన్ పండుగ వేడుకలు

**పవిత్ర జీవన దీప్తి.... రంజాన్ స్ఫూర్తి**
**కేరళ, జమ్మూ కాశ్మీర్‌లలో మాత్రం బుధవారమే**







జమ్మికుంట, ఏప్రిల్10 ( ప్రజా జ్యోతి): దేశవ్యాప్తంగా నేడు రంజాన్ సంబరాలు జరుపుకుంటారు. అయితే కేరళ, జమ్మూ కాశ్మీర్‌లలో మాత్రం బుధవారమే రంజాన్ వేడుకలు మొదలయ్యాయి. దాదాపు నెల రోజులుగా ముస్లిం సోదరులంతా భక్తిశ్రద్ధలతో ఉపవాసాలుంటున్నారు. ఇక నెల రోజుల ఉపవాసాలకు ముగింపుగా జరుపుకొనే రంజాన్ పండుగ (ఈదుల్ ఫితర్) నేడు దేశవ్యాప్తంగా జరగనుంది. 30వ ఉపవాసం ఉంటుందని, గురువారం ఈద్ జరుపుకోవాలని ఢిల్లీలోని ఫతేపురి మసీదు ఇమామ్ ముఫ్తీ ముక్రరం అహ్మద్ అన్నారు. ఢిల్లీలోని షాహీజామా మసీదు మాజీ ఇమామ్ సయ్యద్ అహ్మద్ బుఖారీ సైతం దేశంలో ఎక్కడా నెలవంక కనిపించకపోవడంతో గురువారమే ఈద్ ఉంటుందని తెలిపారు.

## రంజాన్ పండుగ ఎందుకు జరుపుకుంటున్నారు ?

పద్నాలుగు వందల ఏళ్ళ కిందట భయంకర రుగ్మతలతో జనం విలవిలాడారు. ముదిరిన రోగాలకు తోడు హింస దౌర్జన్యం అన్యాయం ఆక్రమాలు, మత్తుపానీయాలు అశ్లీలం అసభ్యత పెచ్చరిల్లాయి. అలాంటి పరిస్థితుల్లో రంజాన్ మాసంలోని ఓ శుభరాత్రి వేళ ఆకస్మాత్తుగా ఆశాకిరణం మెరిసింది. పాపాంధకారాన్ని పారదోలే పవిత్ర ఖురాన్ భూజనులకు అందింది. మానవాళి జీవితాన్ని సంస్కరించి మానవత్వాన్ని పరమళింపచేసింది. అధ్యాత్మిక నైతిక ఆర్థిక. సామాజిక రుగ్మతల్ని నిర్మూలించి నీతి న్యాయస్థాపనకు, సమత, సౌభ్రాత్రంతో సమసమాజ స్థాపనకు ఖురాన్ తోడ్పడిందని ముస్లీం మత పెద్దలు చెప్పారు. ఇస్లాం ధర్మంలో ఈమాన్ (విశ్వాసం) నమాజ్,రోజా, జకాత్, హాజ్ యాత్ర ముఖ్యమైనవి. వీటిపై శిక్షణ ఇవ్వడానికి రంజాన్ మాసం సరైన సమయం. ఓ విధంగా చెప్పాలంటే ఈనెలంతా ముస్లీం లకు శిక్షణ కాలం వంటిది. ఖురాన్ గ్రంథం ప్రభోదించే సమానత్వం, సౌభ్రాత్రాలను ముస్లీంలు పాటిస్తారు. నమాజ్ లో పఠించే ఖురాన్ సూక్తులు దైవ అదేశాలకు అనుగుణమైన జీవితం గడిపేందుకు ఏలగైతే ఉపకరిస్తాయో రంజాన్ ఉపవాసాలు సైతం మనిషిలో మనోనిగ్రహం. సహనం, స్థైర్యం, దైవభితి, దాతృత్వం పెంపొందిస్తాయి. అందుకే నెలంతా ఉపవాసాలు పాటించాలని విస్తృతంగా దాన ధర్మాలు చేయాలని, తరావి నమాజ్ పాటించాలని సృష్టికర్త ముస్లీం లను అదేశించినట్లు పవిత్ర గ్రంథం ఖురాన్ పేర్కొంది. ఉపవాసం (రోజా) : ఉపవాసంమంటే సంయవనం దురుఉద్దేశాల నుంచి దుష్టవాంఛల నుంచి కాపాడుతుంది. మహ్మ ద్ ప్రవక్త నిర్దేశానుసారం ముస్లీంలు రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష పాటిస్తారు. ఉత్తమ మానవత్వాన్ని పెంచే ఈ ఉపవాసం ప్రేమ దయారుపాల్లో బహిర్గతమవుతుంది. సాటి మనిషి వృధా భరిత జీవితాన్ని ఎలా అర్థం చేసుకోవాలో భోదిస్తుంది. మానవున్ని పరిణిత కలిగిన వ్యక్తిగా మారు స్తుంది. పరుల సుఖశాంతుల కోసం జీవించే లా చేస్తుంది. ఉపవాసం అధ్యాత్మికమైన ప్రాణవాయువు రంజాన్ మాసం లో అన్ని రోజులు నిరహార దీక్షలో ఉండి తమ ధోరణి వల్ల ఏర్పడిన సమస్యల్ని జరిగిన పాపకృత్యాల్ని తలచుకొని పశ్చాత్తాపంతో మన్నించుమని అల్లాహ్ ని ఎవరు వేడుకొంటారో వారి లక్ష్యం నేరవేరినట్లేనని ఇస్లామ్ ప్రకటిస్తుంది. ఈ ఉపవాసాన్ని అరబిక్ భాషలో "సౌమ్" అంటారు. సౌమ్ అంటే ఏదైనా ఒక వస్తువుకు దూరంగా ఉండటమని అర్థం. ఉషోదయం నుంచి సూర్యాస్తమయం దాక తినడం త్రాగడం వంటి వాటికే కాక మనోవాంఛలకు దురుఅలవాట్లకు దూరంగా ఉంటారు. కనుక సౌమ్ (పవిత్ర మాసం) స్థారకమై వెలిసింది. రోజా ఉండే వారు ఉష:కాలనికి ముందే మేల్కోవాల్సి ఉంటుంది. తెల్లవారు జూమునా నాలుగైదు గంటల మద్య అన్నపానీయాలు సేవనం పూర్తి చేస్తారు. దీన్ని "సహేరి" అంటారు. ఇక సూర్యాస్తమయం కాగానే ఉపవాస దీక్ష విరమణ చేస్తారు. దీన్ని "ఇఫ్తార్" అంటారు. ఉపవాస వ్రతం పాటించే వారు ఈ మాసమంతా రోజు అయిదు వేళల నమాజ్ కాక రాత్రి అదనంగా తరావి నమాజ్ ఉంటుంది. మసీదుల్లో ముస్లీంలు తన్మయులవుతారు. ప్రతి ఇల్లు సహేరి-ఇఫ్తార్ తో కొత్త శోభతో అలరారుతుంది. అందరిలోను సేవా దృక్పథం అత్మీయతా భావాలు వెలవడుతాయి. తనలోని కారుణ్య గుణం తన దాసులైన మానవుల్లోను ఉండటాన్ని చూసి అల్లాహ్ ఇష్టపడుతాడు. కరుణించేవాడైనా అల్లాహ్ పేరిట ప్రతి మంచి పని ప్రారభించాలంటుంది. ఇస్లామ్ శాంతి సహనం సామరస్యం త్యాగం ఆధ్యాత్మక ప్రధాన లక్ష్యంగా రూపుదిద్దుకుంటుంది. రంజాన్ మాసం స్వార్థానికి పరమ విరోధిగా ఉండమని బోధిస్తుంది. మహ్మద్ ప్రవక్త ఒక సారి ఇలా చెప్పారు.ఉపవాసంలో ఉండి అసత్యం పలికితే ఆ వ్యక్తి కేవలం ఆకలి దప్పులతో ఉన్నట్లు లెక్కఅల్లాహ్ దృష్టిలో అతని ఉపవాసానికి ఎలాంటి విలువ ఉండదు. ఉపవాస లక్ష్యం మనిషి ఆకలి దప్పులతో ఉంచటం కోసం కాదు అసమయంలో అల్లాహ్ పై విధేయత కనబరిచి తన పరిధిలో మరింత పవిత్రంగా ఉండటం అలవరుచుకోవడానికి ప్రభువు నిషేదించిన చెడులకు దూరంగా ఉంచటానికి రంజాన్ మాసం తరువాత కూడ అదే స్ఫూర్తిని కొనసాగించాలి. ఇది ఇస్లాం జీవన విధానంకావాలని నెల రోజుల పాటు చిత్త శుద్ధితో పాటు పరలోక ప్రతిఫల ఆపేక్షతో పచ్చినీరు కూడ తీసుకొకుండా మనోవాంఛలకు దూరంగా కఠిన ఉపవాస దీక్ష నిర్వహించిన తర్వాత వ్యక్తి మనసు శరీరం పూర్తిగా పరిశుద్ధమవుతాడు. రంజాన్ తర్వాత ఆ స్ఫూర్తిని కొనసాగిస్తే ప్రాపంచిక మాయలో పడిపోయో ప్రమాదం ఉండదు. తన పక్క వ్యక్తి ఆకలితో అలమటిస్తుండగా తాను మాత్రం సుఖసంతోషాలతో గడపడం సరికాదని మహ్మద్ ప్రవక్త భోదించారు.

## ఫిత్రా

రంజాన్ నెలలో రెండు విధాలుగా దానం చేస్తారు. మొదటిది ఫిత్రా దీన్ని రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు నిరుపేదలకు చెల్లిస్తారు. ఈ దానం వల్ల పేదల పండుగ అవసరాలు తీరుతాయి. అందువల్ల వాన ఫిత్రాను పండుగ కన్నా వారం రోజుల ముందే ఇవ్వాలి. ఆపైకంతో పేదలు నూతన వస్త్రాలు కొంటారు. ఫిత్ర దానం చెల్లించినంతవరకు రంజాన్ ఉపవాసాలు ఫలప్రదం కాదని ఇస్లామ్ చెప్తుంది. ఫీత్రాకు ముస్లీయేతరులు అర్హులే. కులమతాల విచక్షణ చూపడం ధర్మం కాదంటోంది ఇస్లామ్.

## జకాత్ పేదలకు ఆర్థిక హక్కు

రెండవ దానం జకాత్ జకాత్ అంటే అరబిక్ భాషలో పరిశుద్ధ పరచడం అభివృద్ధి పరచడం అని అర్థాలు సంపన్నుల వద్ద నిలువ ఉన్న ధనంతో రెండున్నర శాతం ప్రతి సంవత్సరం అల్లాహ్ కానుకగా నిరుపేదలకు అందజేయాలి. సత్కార్యలకు వినియోగించాలి. ముస్లీంలు జకాత్ చెల్లింపులకు రంజాన్ ను ఎంచుకుంటారు. ఇస్లాం ధర్మశాస్త్రానుసారంగా నమాజులు,ఉపవాసం చేసినట్లే జకాత్ సైతం తప్పనిసరిగా పాటించాల్సిన విధి. ఉపవాసం శారీరక పరమైన ఆరాధన అయితే జకాత్ ఆర్థికపరమైన ఆరాధన. దానం వల్ల మానవుల్లో త్యాగం సానుభూతి సహనం పెంపొందుతాయి. ఆత్మ పరిశుద్ధమవుతుంది.

## ఎత్తెకాఫ్

ముస్లీం యువకులు రంజాన్ నెలలో పూర్తిగా దైవ ప్రార్థనలో తలమునకలై మసీదుల్లోనే ఉంటారు. అన్నం నీరు అంతా అక్కడే దీనినే ఎత్తెకాఫ్ అంటారు. ఈ మాసం చివరి 10రోజుల్లో ప్రాపంచిక వ్యవహారాలతో సంబంధం లేకుండా కేవలం దైవారాధన దైవనామస్మరణాలతో మసీదుల్లో అయిన ఎత్తెకాఫ్ వేళ మసీదు నుంచి బయటికి రారు. అసలు ఇంటి విషయాలను పూర్తిగా పట్టించుకోరు. మచ్చుకు 10 రోజుల పాటు మసీదులో ఎత్తెకాఫ్ నిర్వహించాలి. దీనితో చేడును దరికి రానీయక పోవడం అత్మనిగ్రహం భక్తి వంటి మాననీయ గుణాలు అలవడుతాయి.

## ఫర్జ

ముస్లీంలు తప్పకుండా పాటించాల్సిన నిబంధనలే ఫర్జ్ ఇవీ చట్టంలోని రూల్స్ వంటివన్నమాట. వీటిని ఎట్టి పరిస్థితుల్లోను ఉల్లంఘించకూడదు. నమాజ్ చేయడం రోజా జకాత్ పాటించడం హజ్ యాత్ర వారి తల్లిదండ్రుల్ని భార్య పిల్లలను పోషించడం రోజుకు 5 వేళల నమాజ్ చేయడం వంటివి ఫర్జ వీటిని ఉల్లఘించే విల్లేదు.

## సున్నత్

మహ్మద్ ప్రవక్త పాటించిన సంప్రదాయాన్ని నియమాలను సున్నత్ అంటారు. ఆయన పాటించిన అన్ని విషయాల్ని ఆచరించాలి. నమాజ్ కు ముందు వజు చేయడం నియమం

## హదీస్

మహమ్మద్ ప్రవక్త ఉపన్యాసాల సముహారమే హదిస్ ఇస్లాం ప్రకారం జీవితంలో ఏలా నడుచుకోవాలో పలుసందర్భాల్లో ఆయన తన శిష్యులకు సూచించారు వీటినే హదీస్ అంటారు లైలతుల్ ఖద్ర్ (షబ్ ఎ ఖద్ర్): రంజాన్ నెల చివరి 10 రోజుల్లో అత్యంత శుభప్రదమైన రాత్రి ఒకటుంటుంది. అది 1000 మాసాల కన్న శ్రేష్టతరమైందని ఖురాన్ వివరిస్తుంది. ఈ రేయిని లైలతుల్ ఖద్ర్ అంటే మహత్వపూర్ణమైన రాత్రి అని అర్థం. ఈ రాత్రే దివ్యఖురాన్ అవతరించిందని విశ్వాసం. 1000మాసాలంటే ఒక జీవితం కాలమని భావించి 83 సంవత్సరాలు క్రమం తప్పకుండా చేసే ఆరాధన కన్నా ఈ రాత్రి చేసే ఆరాదన మహత్తరమైంది. ఈ రాత్రంతా మేలుకొని ప్రార్థనల్లోను ధ్యానంలోను గడిపితే హృదయాల్ని అవరించిన అజ్ఞానపు అంధకారం తొలిగిపొయి అధ్యాత్మిక తేజం మనశ్శాంతి " లభిస్తాయని పుణ్యప్రాప్తి జరుగుతుందని విశ్వసిస్తారు. ఇందుకు సంబందించిన అనేక ఉపదేశాలు ఈరాత్రి వింటారు. హృదయం ప్రశాంతమవుతుంది. నిర్మలమై పరోపకార సౌరభాన్ని వెదజల్లుగలుగుతుంది.

రోజా విదులు.: సాధరణంగా ప్రతి విశ్వాసి రంజాన్ నెలలో రోజాతో పాటు అవయావాల రోజా పాటించాలి. దీనికి ఆరు విధాలైన విధుల్ని దృష్టిలో పెట్టుకోవాలి. చూపుకు సంబంధించిన రోజా: చూపులు కిందికి వాల్చుకొవడం,మర్యాద కళ్ళతో మసీద్ను చూడండి. పవిత్ర ఖురాన్ చూడండి. వీలైతే కాబా గృహ కాంతుల్ని చూడండి. సువాసన భరితమైన మక్కా నగర వీధులను దర్శించండి. అంతేకాని అల్లాహ్ నిషేదించిన వస్తువులను చూడకండి. స్త్రీలను చూడకండి. దైవభక్తిని దూరం చేసే ఏ చూపును చూడకండి. నాలుక రోజా: అసభ్యకరమైన మాట నోటితో రాకూడదు. మాట్లాడేటప్పుడు సభ్యత గల మాటలే మాట్లాడాలి. ఖురాన్ పఠణం చేయండి. ఖురాన్ ను దర్శించండి. దైవనామస్మరణ చేయండి. దేవుని గొప్పతనాన్ని ప్రశంసించండి. అనవసర విషయాలు మాట్లాడకండి. తీట్లు పరోక్ష నింద చాడీలు మొదలైన వాటి జోలికి పోకండి. శరీరానికి ఏదైనా మురికి అంటితే దాన్ని కడిగేస్తే పోతుంది కాని నోటిని సప్త సముద్రాలతో కడిగినా అమురికి పోదు. చేతి రోజా: చేతిని పుణ్యాకార్యం కోసం మాత్రమే ఉపయోగించాలి. మూత్ర శుద్ధి లేకుండా దివ్యఖురాన్ ను తాకరాదు. పుణ్యపురుషులతో చేతిని కలుపాలి. చేతులెత్తి దరుదే షరీఫ్ అర్పించండి. కాళ్ళ రోజా: నడిస్తే పుణ్యకార్యలు చేసేందుకు నడవాలి. మసీద్ వైపు నడవాలి. పుణ్యాకార్యాలను ప్రోత్సాహించాలి. సహాయం చేసేందుకు నడవాలి. హలాల్ సంపాదన: దీనినే దర్మ సమ్మతమైన సంపాదన అంటారు. ఇఫ్తార్ చేసే సమయంలో తీసుకోవాలి. ఎందుకంటే గొంతు వరకు నిండినా కడుపు కంటే అయిష్టమయినది అల్లాహ్ వద్ద మరేది లేదు. భయం అశ:రోజా విరమించిన తర్వాత భయం అశ వంటి భావం ఏర్పాడాలి. అల్లాహ్ తమ వ్రతాన్ని అంగీకరించి తన్ను తన ప్రియదాసుల్లో చేర్చుకుంటాడన్న ఆశతో ఉండాలి. జీవితాన్ని సద్భావనలతో సహకారం సహజీవనం వంటి ఉన్నత గుణాలతో సలీకృతం చేసుకున్నప్పుడే ఇహపర సుఖాలు ప్రాప్తిస్తాయన్నది రంజాన్ సందేశం.

# చిన్న హనుమాన్ జయంతి భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్





మల్యాల, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) : తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో ఏప్రిల్ 23 వ తేదీ బుధవారం శ్రీ చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే ఉత్సవాలకు భద్రతా ఏర్పాట్లను బుధవారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పరిశీలించారు. చిన్న హనుమాన్ జయంతి కి రాష్ట్రం నలుమూలల నుంచి దీక్ష స్వాములు భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకుంటారు కాబట్టి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకునే విధంగా మరియు అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.ఆలయ పరిసరాల్లో,మాలవిరమణ,క్యూలైన్లలో,వాహనాల పార్కింగ్,వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్పీ వెంట డిఎస్పి రఘుచందర్,సీఐ నీలం రవి,ఎస్సై అబ్దుల్ రహీం ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

కరీంనగర్, ఎప్రిల్ 10, (ప్రజాజ్యోతి):పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి. జిల్లా కాంగ్రెస్ నేత మాచర్ల ప్రసాద్ సమక్షంలో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో బుధవారం నగరానికి చెందిన బిఆర్ఎస్ నేతలు మాజీ కార్పొరేటర్ జక్కని ఉమాపతి, పాల్తేపు కిషన్, పోకల లక్ష్మీనారాయణ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులమై, కాంగ్రెస్ పార్టీ ద్వారా మాత్రమే ప్రజలు మెచ్చిన సుపరి పాలన సాధ్యమవుతుందనే సంపూర్ణ విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని నేతలు తెలిపారు.

## అబుదాబిలో అంబరాన్నంటిన ఉగాది సంబరాలు



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి) : అబుదాబి లోని బీఏపీఎస్ హిందూ మందిర్ లో.. కొత్త ఆశలకు,కొత్త కలలకు, కృషికి నాంది పలికే ఉగాది శుభదినం సందర్భంగా పలు దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు కార్మికులు నిర్వహించారు. ఈ సంవత్సరం కార్మికుల జీవితంలో శ్రేయస్సు, సంతోషం నింపాలని దేవుణ్ణి వేడుకున్నారు.గల్ఫ్ కార్మికుల కు,క్రోధి నామ సంవత్సరం ఉగాది సంవత్సరం సందర్భంగా, యూఏఈ ప్రవాస మిత్ర లేబర్ యునియన్ అధ్యక్షుడు బతిని రాజాగౌడ్ గల్ఫ్ కార్మికులకు శుబాకాంక్షలు తెలిపారు, అబు ధాబి లో గల్ఫ్ కార్మికులు ఒకరికొకరు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు, పూజలు నిర్వహించారు, అబు దాబి ప్రభుత్వానికీ, ప్రవాస మిత్ర లెబరు యూనియన్ అధ్యక్షుడు బతిని రాజ్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు, రాజా గౌడ్ మాట్లడుతూ కార్మికుల కోసం అనేక రకాల దేవతలను, ఋషులను, గుడిలో అద్భుతంగా నెలకొల్పారు అనిఅన్నారు,,అధికసంఖ్యలో,భారతీయులు దర్సించుకునార న్నారు, పురుషులకు, స్త్రీలకు , ప్రత్యేక వసతులు, ఉన్నాయి అని అన్నారు. గల్ఫ్ లో బి ఏ పీ ఎస్ హిందూ మందిర్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా భావిస్తున్నామన్నారు. ప్రవాస భారతీయుల తరఫున రాజా గౌడ్ యూఏఈ ప్రభుత్వానికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పీ, శ్రీనివాస్, బి, బిమేష్, నరేష్.పీ,సతోసు,రఘు, నవీన్, ప్రసాదు, ఎం ,రమేష్, లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

మల్యాల, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం కొండగట్టు నుండి దొంగలమర్రి మధ్య జగిత్యాల మరియు కరీంనగర్ ప్రధాన రహదారి బుధవారం కారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు జగిత్యాల రూరల్ మం పోరండ్ల గ్రామనికి చెందిన వేణు అతని కుమారుడికి గాయాలు అయ్యాయి.





# రుణ యాప్‌లతో జాగ్రత్త

ఇల్లంతకుంట ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి) ఆన్లైన్ రుణాల పేరుతో పుట్టుకు వస్తున్న యాప్ లు అమాయకుల్ని పీల్చి పిప్పి చేస్తున్నాయి. మొబైల్ ఫోన్లకు మెసేజ్ లు పంపించి రుణాలు తీసుకునేట్లు ప్రలోభపరిచి తర్వాత ఇష్టం వచ్చినట్లుగా వడ్డీలు వసూలు చేస్తున్నాయి పరువు పోతుందని చాలామంది పోలీసులకు ఫిర్యాదు చేయడానికి ముందుకు రాకపోవడంతో నిర్వాహకులు రెచ్చిపోతున్నారు. మొదట ఫోన్లు చేసి వేధించడంతో మొదలు పెట్టి తర్వాత వారి బంధువులు స్నేహితులకు అసభ్యకరమైన ఫోటోలను పంపి తీవ్ర ఆవేదనకు గురయ్యేలా చేస్తున్నారు. లోన్ యాప్ మొబైల్ లో డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా ఆ ఫోన్లో ఉన్న అన్ని వివరాలు నిర్వాహకులకు చేతులకు చిక్కుతున్నాయి. ఎలాంటి తాకట్టు లేకుండానే రుణాలు ఇస్తుండడంతో ముఖ్యంగా యువత ఈ యాప్ ల లో లోను తీసుకోవడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. మండలంలో పలువురు బాధితులు ఉన్న అదనపు వడ్డీ చెల్లించి రుణం రద్దు చేయించుకుంటున్నారని పరువు పోతుందని ఫిర్యాదు చేయడం లేదని పోలీసులు చెబుతున్నారు. ఇటీవల మండల కేంద్రానికి చెందిన ఒక యువకుడు లోన్ యాప్ వారు ఇబ్బంది పెడుతున్నారని తీసుకున్న దానికంటే ఎక్కువనే చెల్లించానని అయినా కూడా లోన్ యాప్ వారు వేధిస్తున్నారని పోలీసు లను సంప్రదించగా ఆ యువకుడి సమస్యను పోలీసులు పరిష్కరించారు. అలా ఎవరు కూడా లోన్ యాప్ ల వారికి భయపడవద్దని తమకు ఫిర్యాదు చేస్తే బాధితులకు న్యాయం చేస్తామని పోలీసులు అంటున్నారు.


### పోలీస్ అధికారుల సూచనలు

యాప్ ల ద్వారా రుణాలు పొంది ఇబ్బంది పాలు కావద్దు ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్యాంకులు, సంస్థల ద్వారా మాత్రమే రుణాలు తీసుకోవాలి.

చిరునామా లేకుండా ఎలాంటి గుర్తింపు లేకుండా ఎక్కడో ఉంటు లోన్ యాప్ ద్వారా రుణాలు ఇచ్చే వారిని అస్సలు నమ్మొద్దు. పది వేల పాయల రుణం తీసుకుంటే మీ వద్ద నుండి లక్ష వరకు డబ్బులు వసూలు చేసే వరకు బాధితులని యాప్ నిర్వాహకులు వదిలిపెట్టరు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారు ఎక్కువగా లోన్ యాప్ లకి ఆకర్షితులవుతున్నారు. తాము మారుమూల గ్రామాల్లో ఉన్నామని తమను ఎవరు గుర్తించలేదని తమ వద్ద ఎవరు డబ్బులు చేయలేరులే అని భావిస్తున్నారు కానీ రుణాలు తీసుకునే సమయంలో మొబైల్ ఫోన్లో యాప్ కు ఇచ్చే అనుమతుల వల్ల అందులోని నెంబర్లు వ్యక్తిగత వివరాలు అన్ని లోన్ యాప్ నిర్వాహకులకు చిక్కుతున్నాయి. వారు అడిగిన డబ్బులు చెల్లించకపోతే తీసుకున్న వారి ఫోటోలను మార్పింగ్ చేసి కుటుంబ సభ్యులకు బంధువులకు, స్నేహితులకు పంపిస్తారన్న విషయం ప్రతి ఒక్కరు గుర్తించాలి.

**ఓటిపిలు షేర్ చేయవద్దు.**
**బాధితులు అఘైత్యాలకు పాల్పడవద్దు.**





**అప్రమత్తంగా ఉండండి.**

ఎస్ ఐ. ఎల్ రాజు. ఇల్లంతకుంట.

మొబైల్ ఫోన్ల ద్వారా ఇంటర్నెట్ వినియోగం పెరిగిన క్రమంలో లోన్ యాప్ ప్రచారం డబ్బులు అవసరమైన వారికి మంచి అవకాశం లా కనిపిస్తుంది. నిర్వాహకులు ఎవరో తెలియకుండానే తీసుకుంటున్న రుణాలు తర్వాత తీసుకున్న వారికి తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ యాప్ ల ప్రచారానికి లొంగి వారి మెసేజ్ లకు స్పందించకండి. ఒక్కసారి వారి వద్ద రుణాలు తీసుకుంటే చాలా ఇబ్బందులు ఎదురవుతాయి. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించండి ప్రజలను ఈ విషయంలో చైతన్యవంతం చేయడానికి కళాజాత బృందాలతో, ప్రచారం చేస్తున్నాం, గ్రామాలలో సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తున్నాం. ప్రజలు ఎవరైనా సైబర్ మోసానికి గురి అయిన 24 గంటల్లో 1930 కి లేదా డయల్ 100 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి. అపరిచిత వ్యక్తుల కు ఓటిపి బ్యాంక్ అకౌంట్ వివరాలు చెప్పవద్దు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు పరిశీలిన

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు**
**కళ్యాణ మండపం పరిశీలించిన అధికారులు**
**పార్కింగ్ స్థల పరిశీలన**
**హాజరైన ఆర్డీవో రమేష్**

జమ్మికుంట,ఏప్రిల్10( ప్రజా జ్యోతి): అపర భద్రాద్రి ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ముఖ్యమైన ఘట్టం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం దగ్గర పడుతుండడంతో ఏర్పాట్లను హుజురాబాద్ ఆర్డీవో రమేష్ హాజరై బుధవారం సాయంత్రం ఏర్పాట్లు పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట తహశీల్దార్



రాణి, ఆలయ కార్య నిర్వహణ అధికారి కే. సుధాకర్ తో కలిసి కళ్యాణ మహోత్సవం నిర్వహించే మండపంలో ఏర్పాట్లను పరిశీలించారు. కళ్యాణ మహోత్సవానికి వచ్చే భక్తులకు పార్కింగ్ లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు పరిశీలించారు. భక్తులకు త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, రవాణా సౌకర్యంలో ఎలాంటి లోటు లేకుండా ఉండే విధంగా అధికారులతో చర్చించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం జమ్మికుంట రా రైస్, బాయిల్డ్ రైస్ మిల్లర్ల యాజమాన్యాల సహకారంతో ఏర్పాటు చేసి మహా అన్నదాన కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట తహశీల్దార్ రాణి, ఆలయ కార్య నిర్వహణ అధికారి కే సుధాకర్, ఆర్ఐ రవీందర్,ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు నైట్ డ్యూటీలు కాదు
# పిల్లలపై మానసిక వత్తిడి తగ్గించండి
### టిఎస్ యుటిఎఫ్ రాజన్నసిరిసిల్ల జిల్లా శాఖ

సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి): గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలతో అప్రమత్తమైన సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి నైట్ డ్యూటీ ఉపాధ్యాయుల సంఖ్యను రెండు నుండి నాలుగుకు పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చారు. ఉపాధ్యాయులు వంతుల వారీగా రాత్రి కాపలా కాయాలని ఉత్తర్వుల్లో పేర్కొనటాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) తీవ్రంగా ఖండిస్తున్నది.గురుకుల ఉపాధ్యాయులను రాత్రి కాపలాదారు స్థాయికి దిగజార్చడం తీవ్ర అభ్యంతరకరం. విద్యార్థుల ఆత్మహత్యలకు వారిపై పెరిగిన మానసిక వత్తిడి కారణం. ఆ అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా వింతైన ఉత్తర్వులు ఇవ్వటం సమంజసం కాదు. ఇంటర్, పదవ తరగతిలో ఉత్తమమైన ఫలితాల పేరిట విద్యార్థులను కార్పొరేట్ విద్యాసంస్థల తరహాలో వత్తిడికి గురిచేస్తూ మానసిక ప్రశాంతత లేకుండా చేస్తున్నారు. ఆ కారణంగానే కార్పొరేట్ విద్యా సంస్థలకు పరిమితమైన ఆత్మహత్యలు గురుకుల విద్యాసంస్థలకు పాకినాయి. వీటికి కారణాలను అధ్యయనం చేసి, నివారణ కోసం శాస్త్రీయమైన చర్యలు చేపట్టటానికి మానసిక నిపుణులతో కూడిన అధ్యయన కమిటీని నియమించాలని టిఎస్ యుటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్ గౌడ్ డిమాండ్ చేసారు. అత్యధిక గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో నిర్వహిస్తూ విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించటంలో వైఫల్యం ఉంది. మెస్ చార్జీలు పెంచుతామని చెప్పి రెండేళ్ళు గడిచినా జిఒ ఇవ్వలేదు.ఎండలను తట్టుకోవడానికి విద్యార్థులకు పుచ్చకాయలు, చల్లని మజ్జిగ, చల్లని నీరు, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కానీ అదనపు బడ్జెట్ ఇవ్వకుండా ఎలా సాధ్యమో అధికారులే చెప్పాలి. ఉపాధ్యాయులపై ఇప్పటికే బోధనేతర పనుల భారం అధికంగా ఉంది. ఇప్పుడు రాత్రి డ్యూటీలో ఉండే ఉపాధ్యాయుల సంఖ్యను పెంచడం ద్వారా వారిపై వత్తిడి మరింత పెరుగుతుంది. కనుక ఉపాధ్యాయులను నైట్ వాచ్ మన్ లు గా మార్చకండి. విద్యార్థులపై మానసిక వత్తిడిని తగ్గించి ఆహ్లాదకర వాతావరణంలో చదువుకునే విధంగా ప్రోత్సహించాలని టిఎస్ యుటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్ రావు,ఉపాధ్యక్షులు రమేష్,కోశాధికారి రవీందర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## పెద్దపల్లి ఎంపీకి త్రిముఖ పోటీ

కాల్వ శ్రీరాంపూర్, ప్రజా జ్యోతి ,ఏప్రిల్ 10:– పెద్దపల్లి ఎంపీ కి వివిధ పార్టీల నుండి టిక్కెట్లు రానివారు కొందరు ఎంపీ పనిలో ఇండిపెండెంట్గా పోటీ చేసే అవకాశం ఉన్నప్పటికీ ముఖ్యంగా మూడు ప్రధాన పార్టీల నుండి పోటీ ఉండే అవకాశం ఉంది ఇందులో తెలంగాణ ప్రాంతీయ పార్టీ అయినాటిఆర్ఎస్ పార్టీ నుండిధర్మపురి ఎమ్మెల్యేమాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ నుండిచెన్నూరు ఎమ్మెల్యేగడ్డం వివేక్ కుమారుడు గడ్డం వంశీదేశంలో అధికారంలో ఉన్న పార్టీ అయినా భారతీయ జనతా పార్టీనుండి నేతకాని కులానికి చెందిన భూమాస శ్రీనివాసుల మధ్య త్రిముఖ పోటీ ఉన్నట్లు తెలుస్తోందిగెలుపు కొరకు ఎవరికి వారు ప్రచారం ముమ్మరంగాచేస్తున్నారుఅయినప్పటికీతెలంగాణ ప్రాంతీయ పార్టీ అభ్యర్థిమాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విజయం సాధించినజాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీవిజయంసాధించునోదేశంలోఅధికార పార్టీ అయినాబిజెపి పార్టీ అభ్యర్థి గుమాస శ్రీనివాస్ విజయం సాధించును వేచి చూడాల్సిందే



## మెట్ పల్లి డీఎస్పీని కలిసిన అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) : ఇటీవల మెట్ పల్లి డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉమామహేశ్వరరావును బుధవారం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మెట్ పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో జరుగుతున్న పలు అట్రాసిటీ కేసుల వివరాల గురించి చర్చించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్ కుమార్, భీమారం మండల తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బంగారు దీపక్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చిలువేరి వెంకటేష్ నరయ్య, రాజేశం, అంబేద్కర్ యువజన సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## హోంగార్డ్ లక్ష్మి పదవి విరమణ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు



సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 28 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న గోశిక లక్ష్మీ ను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అని శుభాకాంక్షలు తెలియజేస్తు వెల్ఫ్ ఫెర్ ఫండ్ నుండి ఆర్థిక సహాయంగా 10,000-/రూపాయలు అందజేశారు..ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్ పాల్గొన్నారు..

## శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభం



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీరామ నవమి ఉత్సవాలను ప్రారంభించడం జరిగింది. మంగళ వారం నుండి శ్రీరామనవమి వరకు ప్రతిరోజు సీతారామ లక్ష్మణ ఉత్సవ విగ్రహాల కు అభిషేకం కుంకుమ పూజ నిర్వహించి శ్రీరామ నవమి రోజు సీతారామ కళ్యాణ మహోత్సవంతో కార్యక్రమం ముగుస్తుందని పురోహితులు మేడిపల్లి మారుతి శర్మ శాస్త్రి లు తెలిపారు.ఈ పూజా కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, కార్యదర్శి ఎల్మీ రవి, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, వాసవి దేవాలయం అధ్యక్షులు చాడ సురేష్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, వాసవి విద్యా కమిటీ అధ్యక్షులు పడిగల శ్రీనివాస్, సాంస్కృతిక కమిటీ అధ్యక్షులు చింత లవ కుమార్, జొన్న శ్రీనివాస్, బండారి శివ, చిట్టి మిల్లి శ్రీనివాస్ చిలమంతుల శివ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న
# నిర్భయంగా పోలీస్ లను సంప్రదించండి

**మహిళల,బాలికల రక్షణ కొరకే షీ టీమ్ లు.**
**జిల్లా వ్యాప్తంగా రద్దీగాల షీ టీమ్ సిబ్బంది మఫ్టీలో నిఘా.**
**మహిళలను వేధిస్తున్న పోకిరీలపై 05 కేసులు , 04 పెట్టి కేసులు నమోదు.**
**మహిళలు,బాలికలు,విద్యార్థినిలు వేధింపులకు గురైనట్లు అయితే వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 లేదా డయల్ 100 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి): విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో షీ టీమ్స్ బృందాల ద్వారా కళాశాలలో, పాఠశాలల్లో, విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.మార్చ్ నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 05 ఎఫ్ఐఆర్ లు 04 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మహిళలపై జరుగు నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు జిల్లా వ్యాప్తంగా షి టీమ్స్ ఏర్పాటు చేసి ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు. మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల విని యోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు .ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు ★షీ టీమ్ నంబర్ 87126 56425 డయల్ 100 కు సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్పీ తెలిపారు.

# అల్లీపూర్ గురుకుల పాఠశాలలో అధికారుల తనిఖీలు

రాయికల్, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) : రాయికల్ మండలంలోని అల్లీపూర్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సీనియర్ విద్యార్థులు జూనియర్లపై దాడి చేసిన ఘటనలో విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టిన నేపథ్యంలో గురుకుల పాఠశాలల కరీంనగర్ ఒరిజినల్ కోఆర్డినేటర్ గౌతమ్ బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని రికార్డులను పరిశీలించి విద్యార్థుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో జూనియర్ విద్యార్థులపై సీనియర్లు చేసిన ఘటనపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్సిఓ గౌతమ్ మాట్లాడుతూ ఆరవ తరగతి విద్యార్థిపై ఏడవ తరగతి విద్యార్థి స్నేహ పూర్వకంగా ఉండేవాడని కానీ బాత్రూంకు వెళ్లే సందర్భంలో సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య జరిగిన ఘటనలో జూనియర్ విద్యార్థి గాయపడినట్లు తెలిసిందని ఆయన పేర్కొన్నారు. గాయపడిన విద్యార్థి పాఠశాలలో ఉపాధ్యాయులకు తెలియజేయకపోవడంతో విద్యార్థి తల్లిదండ్రులు ఆశ్రయించి ఆందోళన చేపట్టడం జరిగిందని ఆయన వివరించారు. ఉగాది సందర్భంగా సెలవు దినం కావున పాఠశాలలో ఉపాధ్యాయులు దశల వారిగా విధులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.విద్యార్థి గాయపడిన విషయం ఉపాధ్యాయులకు తెలుపకపోవడం వల్లే తల్లిదండ్రులు ఆగ్రహించారని ఆయన వివరించారు. కాగా ఎట్టి ఘటనలో విద్యార్థి పై దాడి చేసినట్లు ఆరోపిస్తున్న విద్యార్థి కి కౌన్సిలింగ్ నిర్వహించామని, పద్ధతి మార్చుకోకపోతే రానున్న అకాడమీకు సంవత్సరంలో వీర పాఠశాలకు బదిలీ చేస్తామని ఆయన తెలిపారు. అలాగే పాఠశాలలో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని అలాగే సెలవు దినాలలోఒకరికి అదనంగా



మరొక ఉపాధ్యాయుడు, అనగా ఇద్దరు విధులు నిర్వర్తించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే ఉపాధ్యాయులకు సమాచారం అందివ్వడంతో పాటు వైద్యులకు సంప్రదించాలని విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.

## అనాధాశ్రమంలో ఘనంగా సామూహిక జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి,పండ్లు, బ్రెడ్ పంపిణీ**
**సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్**

జమ్మికుంట, ఏప్రిల్10( ప్రజా జ్యోతి): జమ్మికుంట మండల కేంద్రంలో ఉగాది పండుగ పురస్కరించుకొని సామాజిక కార్యకర్త, ఫెర్టిలైజర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో తన మిత్ర బృందం సభ్యులతో కలిసి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి లో గల స్పందన పిల్లల అనాధాశ్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి పిల్లలందరికీ సామూహిక జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు... అనంతరం పిల్లలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, పండ్లు,బ్రెడ్ అందజేశారు... ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ ఏదో ఒక కారణంగా అనాధాశ్రమంలో ఉంటూ చదువుకుంటున్న పిల్లలకి తమకు ఎవరు లేరు అని ఇబ్బంది పడకుండా,తమ కు అండగా ఉన్నామని తెలుపుతూ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వారికి సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించామని తెలిపారు..భవిష్యత్ లో కూడా మరింత సహాయం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు..ఈ కార్యక్రమంలో గోపాల్ రావు , తిరుపతి , జూపాక సందీప్, వోల్లలా శ్రీకాంత్, ,సంపంగి రాకేష్, రాజు,మహంకాళి శివ, దొడ్డె రాజు, మ్యాడగని సురేష్, మిడిదొడ్డి సాయిరాం తదితరులు పాల్గొన్నారు..





## జయంతి ఉత్సవాలకు భారీ బందోబస్తు

**చిన్న హనుమాన్ జయంతికి ఏర్పాట్లు చేయాలి**
**భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

జగిత్యాల క్రైమ్, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే మహోత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో మాల విరమణ, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ వెంట డీఎస్పీ రఘు చందర్, మల్యాల సీఐ రవి, ఎస్ఐ రహీం ఉన్నారు.

# తాగునీటికి ఇబ్బందులు రావద్దు

**ట్యాంకులు, సంపులను తరచూ శుభ్రం చేయించాలి**
**అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి**
**ఎక్కడ సమస్య ఉన్న వెంటనే పరిష్కరించండి..**
**కలెక్టర్ పమేలా సత్పతి**





కరీంనగర్, ఏప్రిల్ 10, (ప్రజాజ్యోతి): వేసవి కాలం నేపథ్యంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బుధవారం కొత్తపల్లి మండలం కమాన్ పూర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద, చింతకుంట లోని వినాయక నగర్ లో ఎస్డీఎఫ్ నిధులతో కొత్తగా వేసిన బోర్ వెల్లను పరిశీలించారు. బోర్వెల్లు ఎన్ని ఫీట్లు వేశారు. తాగునీటి సరఫరా ఎలా ఉందని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇబ్బందులు ఉన్నచోట వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కమాన్పూర్ లో స్థానిక మహిళలతోనూ జిల్లా కలెక్టర్ మాట్లాడారు. మిషన్ భగీరథ నీరు సరిగా వస్తున్నదా ఎంతసేపు సరఫరా చేస్తున్నారు ఇక్కడ తాగునీటికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు సిబ్బందితో శుభ్రం చేయించాలని అధికారులకు సూచించారు. బ్లీచింగ్ పౌడర్ సైతం ట్యాంకుల్లో చల్లాలని తెలిపారు. అదేవిధంగా నాచు పేరుకు పోకుండా తరచూ సంపులను శుభ్రం చేయించాలని పేర్కొన్నారు. అపరిశుభ్రంగా ఉన్న నీరు తాగితే ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని చెప్పారు. తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అవసరం ఉన్నచోట యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉండకుండా అప్రమత్తంగా ఉంటూ ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈ సూర్య ప్రకాశ్, తహసీల్దార్ రాజేశ్, ఆర్ఐ అరుణ్, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న సన్నిధిలో ముడుపు విప్పి మొక్కు చెల్లించిన మంత్రి పొన్నం ప్రభాకర్



మల్యాల, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) :మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని బుధవారం రాష్ట్ర బిసి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆంజనేయ స్వామికి ఎన్నికల సమయంలో గెలుపొందాలని కట్టిన ముడుపును విప్పి మొక్కు చెల్లించుకున్నారు.ఆలయ అధికారులు వేద పండితులు స్వాగతం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.మంత్రి వెంట ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,డిసిసి అధ్యక్షుడు మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తుందని,కొండగట్టు ను అభివృద్ధి చేస్తామని మాయమాటలు చెప్పిన మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ ఫలితం అనుభవిస్తుందని,కొండగట్టు బస్సు యాక్సిడెంట్ బాధితులను కెసిఆర్ పరామర్శించలేదని విమర్శించారు.బిఆర్ఎస్ బిజెపి పార్టీలు కరీంనగర్ జిల్లా అభివృద్ధికి ఏం చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాలకు మొత్తం స్థానాలు గెలుస్తామని తెలిపారు.కరీంనగర్ కు బండి సంజయ్ ఎన్ని నిధులు తెచ్చారో తెలుపాలని,కాలు కింద పెట్టని వినోద్ కుమార్ మార్నింగ్ వాక్ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలు మాయమాటలు నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి,శ్రీను రామాంజనేయులు,తిరుపతి సతీష్ పలువురు జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

# రైతుల నోట్లో మట్టికొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**రైతుల ఉసురు పోసుకుంటే..**
**ప్రభుత్వానికి పుట్టగతులుండవు**
**రైతులకు ఎండిన పంటలకు ఎకరాకు రూ. 25000ల పంట నష్ట పరిహారం ఇవ్వాలి**
**యాసంగి పంటకు క్వింటాలుకు రూ.500ల బోనస్ ఇవ్వాలి**
**కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**



కరీంనగర్, ఏప్రిల్ 10, (ప్రజాజ్యోతి): ఎలాగూ అధికారంలోకి రామనే ఉద్దేశ్యంతో పీసీసీ అధ్యక్షుడి హోదాలో సీఎం రేవంత్ రెడ్డి అడ్డగోలు అబద్దాలు చెప్పి, తీరా ఇప్పుడు అధికారంలోకి వచ్చాక రైతుల నోట్లో మట్టికొడుతున్నారని, రైతుల ఉసురు పోసుకుంటే ప్రభుత్వానికి పుట్టగతులుండవని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గములోని ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ గ్రామంలో ఎండిన పంటలను మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ రైతులపై కక్షగట్టి తెచ్చిన కరువని అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రైతుల బ్రతుకులు ఆగమైపోతున్నాయని అన్నారు. సాగు నీళ్లు లేక ఎండిన పంటలకు ప్రభుత్వం వెంటనే ఎకరాకు 25000ల పంట నష్ట పరిహారంతో పాటు యాసంగి వరి పంటకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మద్దతు ధర కంటే ఏ ఒక్క రైతు పంట అమ్ముకోరని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పడానికే కమిటీల పేరుతో కాలయాపన చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే డిసెంబర్ 9 నాడు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, రైతులు బ్యాంకులకు వెళ్లి రుణాలు తెచ్చుకోవాలని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు రైతు రుణమాఫీపై ఎందుకు స్పందించడం లేదన్నారు. మాయమాటలు మోసపూరిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు హామీలను అమలు చేయడం లేదన్నారు. రైతులకు ఎండిన పంటలకు రూ.25000ల నష్ట పరిహారం, క్వింటాలుకు రూ.500ల బోనస్, 2లక్షల రైతు రుణమాఫీ చేసేంత వరకు పోరాటం చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగానే ప్రాజెక్టుల్లో నీళ్లు అడుగంటి పంటలు ఎండిపోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తోందన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013లో సీఎంగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి తుమ్మిడిహట్టి దగ్గర బ్యారేజ్ నిర్మాణం చేయొద్దని అప్పటి మహారాష్ట్ర సీఎం పృద్విరాజ్ చౌహాన్ కు లేఖలు రాశారని, మహారాష్ట్ర ప్రభుత్వం ఒక్క ఎకరం కూడా భూసేకర చేసేది లేదని వారు అప్పుడు మెలిక పెట్టడంతోనే ఆగిపోయిందన్నారు.గోదావరి నది నుంచి నీళ్లు వృధాగా పోతున్న కూడా ప్రభుత్వం దేవాదుల పంప్ లను ఎందుకు నడపడం లేదని, విద్యుత్ బిల్లు పేరుతో ప్రభుత్వం రైతుల పొలాలను ఎండబెట్టే కార్యక్రమం చేస్తుందన్నారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో గవర్నర్ విద్యాసాగర్ రావు, ముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నవీస్ గార్ల వద్దకు వెళ్లి ఒప్పించి భూసేకరణ చేయించి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ నిర్మాణం చేయడం జరిగిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై ఇక నుంచి పోరుబాట తప్పదని, రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాక విడిచి పెట్టేది లేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీపతి రవిందర్, స్వామి, రాజు, దేవేందర్ రావు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

జమ్మికుంట, ఏప్రిల్10( ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు లో శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది.16 వ వార్డు లో గత 5రోజుల క్రితం శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ భూమి పూజ కార్యక్రమం నిర్వహించగా ఈ దేవాలయం కి భూమి దాత కీ.శే. గొట్టే గోవర్ధన్ ఒక గుంట భూమి విరాళంగా అందించారు.. బుధవారం శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వేద పండితుల మంత్రోశ్చరణలు, మంగళ వాయిద్యాల మధ్య హోమం, బలి హరణ, వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొట్టే హర్షవర్ధన్, వార్డు సభ్యులు కూతాటి రాజయ్య దంపతులు, శ్రీరామ్ రాజబాబు, తిరుపతి, శ్రీనివాస్, గండికోట సమ్మయ్య, రేవెల్లి సమ్మయ్య, యాదగిరి, రమేష్, రేవెల్లి రాజేష్, మురళి, తిరుపతయ్య, వార్డు సభ్యులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు...

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు కేసీఆర్ పరామర్శ



జగిత్యాల టౌన్, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి): ఇటీవల జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పితృవి యోగానికి గురి కాగా ఆయన తండ్రి 13వ రోజు కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా దివంగత హన్మంత రావు చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. తండ్రి మరణంతో శోకతప్తులైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను, వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రులు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, మాజీ స్పీకర్ సురేష్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్, జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, మేడిపల్లి సత్యం, బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్, మాజీ మంత్రి రాజేశం గౌడ్, టెస్కాబ్ చైర్మెన్ రవీందర్ రావు, బీజేపీ నాయకులు రవీందర్ రెడ్డి, మాజీ మేయర్ రవీందర్ సింగ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ హోదాల్లో ప్రముఖులు, అధికారులు, ప్రజలు, పరామర్శించారు.

## ప్రేమ విఫలమై యువకుడి బలవన్మరణం



మల్యాల, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) : మల్యాల మండల రామన్నపేట గ్రామానికి చెందిన వాకులాభరణం మణిదీప్(31) ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మంగళవారం రోజున రాత్రి పదు కొండానికి రూమ్ లోకి వెళ్లిన మణిదీప్ బయటకు రాకపోవడంతో బుధవారం ఉదయం తలుపులు తీసి చూడగా తన రూమ్ లో ఉరి వేసుకొని చూసిన తల్లిదండ్రులు షాకు గురై పోలీసులకు సమాచారం అందించారుసంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వాకులభరణం శ్రీనివాస్ స్థానికంగా సీనియర్ నాయకుడు ఆయన పెద్ద కొడుకు వాకులాభరణం మణిదీప్ ఎంబీఏ పూర్తి చేసి వృత్తిరీత్యా హైదరాబాదులో ఉంటున్న సమయంలో ఒక అమ్మాయితో ఏర్పడ్డ ప్రేమ మనస్పర్ధలు రావడంతో విడిపోవడంతో మనోవేదనకు గురియి ఫిబ్రవరి 20వ తేదీన ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని,ఎంత నచ్చ చెప్పిన వినకుండా ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## బిటిఎఫ్ ఆధ్వర్యంలో
## ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ కు సన్మానం

సిరిసిల్ల టౌన్:ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు విన్నర్స్ పబ్లిక్ అధినేత ప్రసన్న హరికృష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వీరిని బీటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ తరపున రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్, జిల్లా అధ్యక్షుడు కుమ్మరి మల్లేశం, జనరల్ సెక్రెటరీ కర్రోల్ల రాజలింగం, టెట్, డీఎస్సీ, గ్రూప్ వన్, గ్రూప్ టూ, గ్రూప్ త్రీ, ఫ్రీ ఆన్లైన్ కోచింగ్ ఇస్తున్న సందర్భంగా జిల్లా గ్రంధాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ సన్మానించడం జరిగింది.

## ఎంబీబీఎస్ విద్యను
## పూర్తిచేసిన యువతికి ఘన సన్మానం



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) : మెట్ పల్లి పట్టణానికి చెందిన కటకం శంకర్–జ్యోతి దంపతుల కుమార్తె శ్రావణి ఇటీవలే ఎంబీబీఎస్ విద్యను పూర్తి చేసిన సందర్భంగా మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి విద్యా కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. మెమొంటోతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన పేద ఆర్యవైశ్యులకు పిల్లలు ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి ఎల్మీ రవి, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, వాసవి విద్యా కమిటీ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, వాసవి దేవాలయం అధ్యక్షులు చాడ సురేష్, యువజన సంఘం అధ్యక్షులు చకినం కేదార్ నాథ్, వాసవి సేవా అధ్యక్షులు దొంతుల సంతోష్, పాంపట్టి అరుణ్, చిలమంతుల శివ, చిటిమిల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయంలో
## పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు

సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంధాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు విన్నర్స్ పబ్లికేషన్స్ అధినేత,పోటీ పరీక్షల సంచలనం ప్రసన్న హరికృష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ బుధవారం నిర్వహించిన పోటీ పరీక్షల పై అవగాహన సదస్సు కు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఇట్టి సదస్సులో అభ్యర్థులకు పరీక్షలలో విజయం సాధించడానికి మెళకువలు, మోటివేషన్ , అభ్యర్థులతో ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయ ఉద్యోగాలు డీఎస్సీ & టెట్ ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు విన్నర్స్ పబ్లికేషన్స్ ద్వారా ఉచితంగా ఆన్లైన్ క్లాసులు అందించనున్నారు. విన్నర్స్ పబ్లికేషన్స్ వివిధ పోటీ పరీక్షల పుస్తకాలు గ్రంధాలయంలో అందుబాటులో ఉంచనున్నారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంధాలయ కార్యదర్శి బుగ్గారెడ్డి, గ్రంధాలయ పాలకులు శంకరయ్య,మల్లయ్య తెలిపారు.





## మేధస్సుకు ప్రేరణ
# జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవ్



సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి): సిరిసిల్ల పట్టణంలో సుభాష్ నగర్ లో కెవి స్కూల్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవ్ నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవంలో 112 ఉన్నత పాఠశాలల నుండి 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ విద్యార్థులకు వ్యాస రచన మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. వీరి నుండి 15 మందిబాలురను, 15 మంది బాలికలను ఎంపిక చేసి వారికి ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. ఈ ఇంటర్వ్యూలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఒక బాలిక ఒక బాలురను గుజరాత్ లోని వాద్ నగర్ లో జరిగే ప్రేరణ శిక్షణ కోసం పంపిస్తారు.

**ప్రేరణ : అనుభవ పూర్వకమైన అభ్యసన కార్యక్రమం - ముఖ్యాంశాలు**

జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవ్: జే ఎన్ వి/కేవీ ప్రిన్సిపల్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తూ జిల్లా స్థాయి ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. జిల్లాలోని అన్ని పాఠశాలల నుండి ఎంపికైన విద్యార్థులు పాల్గొంటారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన ఒక బాలిక ఒక బాలుడు "ప్రేరణ కార్యక్రమం(గుజరాత్)"లో పాల్గొనడానికి అర్హులు. ఎంపికైన బాలిక యొక్క పాఠశాల కు చెందిన ఒక ఉపాధ్యాయురాలిని గైడ్ టీచరుగా పై కార్యక్రమానికి ఎంపిక చేస్తారు. జాతీయ స్థాయి ప్రేరణ కార్యక్రమం,ది వెర్నాక్యులర్ స్కూల్, వాద్ నగర్, మెహసాన జిల్లా, గుజరాత్ లో విభిన్న రాష్ట్రాలలోని పది జిల్లాల నుంచి 20 మంది (బాయ్స్:10 గర్ల్స్:10) విద్యార్థులను ఒక బ్యాచ్ గా చేసి వారం రోజులు అనుభవ పూర్వక శిక్షణ ఇస్తారు. వారితో 10 మంది గైడ్ టీచర్స్ కూడా ఉంటారు. వారికి 8 తరగతి గదుల్లో 8 మంది శిక్షణ పొందిన మానిటర్స్ బోధిస్తారు.5 రోజులు తరగతులు నిర్వహిస్తారు. రెండు రోజులు క్షేత్ర సందర్శన ఉంటుంది. మొత్తం 80 బ్యాచ్ ల్లో దేశంలోని 766 జిల్లాల వారికి శిక్షణ పూర్తి చేస్తారు.

ఏ ఒక్క బ్యాచ్ లో కూడా ఒకే రాష్ట్రం నుండి రెండు జిల్లాల వారు ఉండరు.

**ప్రేరణ కార్యక్రమం లక్ష్యాలు:**

నేను ఎవరు?, నా దేశ చరిత్ర, సాంస్కృతిక వారసత్వం ఏమిటి? నా దేశం కోసం నేను ఏమి చేయగలను? అనే విషయాలపై విద్యార్థులు అన్వేషించడానికి ఈ కార్యక్రమం అవకాశాలను సృష్టిస్తుంది.

**ఫలితాలు**

విద్యార్థులు భారతీయ వసుదైక కుటుంభం, భిన్నత్వంలో ఏకత్వం, మన సాంస్కృతిక వారసత్వం విలువలు, స్ఫూర్తివంతమైన భారతీయ నాయకుల గూర్చి తెలిసుకుంటారు. తద్వారా దేశ నిర్మాణానికి తోడ్పడుతారు. దృఢమైన నమ్మకంతో శక్తివంతమైన నాయకత్వ లక్షణాలను అనుభవపూర్వకమైన అభ్యాసం ద్వారా ఆలవర్చుకుంటారు. తద్వారా దేశ ప్రగతికి నిర్మాణాత్మకంగా కృషి చేస్తారు. విద్యార్థులు నైతికతను, ప్రేరణను, సానుకూల దృక్పథంను పెంపొందించుకుంటారు. జిల్లా స్థాయి కార్యక్రమంలో కెవి ప్రిన్సిపల్ శేషాద్రి ప్రసాద్ నోడల్ ఆఫీసర్ గా వ్యవహరించారు. జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ కె.వి పాఠశాలను సందర్శించి కార్యక్రమం నిర్వహణను పరిశీలించారు.

**పాఠ్యాంశాలు:**
1.భారతీయ దేశీయ విజ్ఞానం
2.సాంకేతికత - సృజనాత్మకత
3.స్ఫూర్తిదాయకమైన భారతీయ నాయకులు
4. క్షేత్ర సందర్శనలు
5.యోగ&మెడిటేషన్

**ప్రేరణ కార్యక్రమంలో 9 విషయ ఆధారిత అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. అవి:**
1.స్వాభిమానం& వినయం
2.శౌర్యం & సాహసం
3. పరిశ్రమ& సమర్పణం
4.కరుణ & సేవ
5. వైవిధ్యత& ఏకత్వం
6.సత్యనిష్ఠ & శుచితా
7.నవాచారం & జిజ్ఞాస
8. శ్రద్ధ & విశ్వాసం
9.స్వతంత్రత & కర్తవ్యం

# సుమారు 6.50 లక్షల విలువ గల మద్యం సీజ్

**స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు**

సుల్తానాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి సమీపంలో గల ఓ గోదాములో అక్రమంగా నిల్వ చేసిన రూ.6.50 లక్షల విలువ గల మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళ వారం సుల్తానాబాద్ పెద్దపల్లి ఎక్సైజ్ పోలీసులు ఎన్నికల కోడ్ దృష్ట్యా తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ గోదాములో నిలువ ఉంచిన దాదాపు 90 ఆఫీసర్ ఛాయిస్ మద్యం పెట్టెలు స్వాధీనం చేసుకొని సుల్తానాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కి తరలిం చారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ డీపీఈఓ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ మధ్య ప్రదేశ్లోని చంద్రాచూర్ జిల్లా నుండి అక్రమంగా మద్యం తరలించి కాట్నపల్లిలోని పాడుబడిన గోదాములో నిల్వ ఉంచారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగం గా తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో ఈ మద్యం పట్టుబడినట్లు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. ప్రభుత్వానికి సుంకం చెల్లించకుండా మద్యం నిల్వ ఉంచిన విషయానికి సంబంధించిన వివరాలను త్వరలోనే తెలియజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ ఎసెచ్ఓ గురునాథ్ రాథోడ్, డిటిఎఫ్ సిఐ శిరీష, ఎస్సైలు చిరంజీవి, పావని, జీవన్, హెడ్ కానిస్టేబుల్ శరత్, వెంకటరమణ, కానిస్టేబుల్ కృష్ణ, శ్రీనాథ్, మోసెస్, రమేష్, ప్రశాంత్ రెడ్డి, వనిత, సంగీత, లక్ష్మి, స్రవంతిలతోపాటు పలువురు పాల్గొన్నారు.



# మూఢనమ్మకాల పట్ల దూరంగా ఉండాలి

**మూఢనమ్మకాలపై పోలీసు కళా బృందాలచే అవగాహన కార్యక్రమం**

జగిత్యాల క్రైమ్, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) : మూఢనమ్మకాల పట్ల ప్రజలు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నాపుర్ గ్రామంలో పోలీస్ కళాబృందం వారు మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ల మోసాలు, సైబర్ మోసాలు, నివారణపై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ శ్రీధర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోందని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని గ్రామస్థులను కోరారు. తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం, పోలీస్ తరపున అన్ని విధాల సహాయసహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. కాగా గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలోnచిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు, తంత్రాలు, మూడ నమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమస్య వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు. లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.nఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీధర్, గ్రామ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్, పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





రుద్రంగి మండలాన్ని అన్ని రంగాల్లో

# అభివృద్ధి చేస్తా

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నేతలు
- పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్

రుద్రంగి ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి: రుద్రంగి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు..బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో రుద్రంగి మండల రైతు బంధు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కేసిరెడ్డి నర్సారెడ్డి,శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొమిరె శంకర్, పోగుల నర్సయ్య,మోతె నర్సయ్య,అల్లూరి లచ్చిరెడ్డి,లింగంపల్లి నర్సయ్య,దాసరి గంగరాజం,సంతోష్,రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.. వారికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు...వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం,రాష్ట్రంలో అమలు పరుస్తున్న పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రుద్రంగి మండల కేంద్రాన్ని ఇక్కడ పుట్టి పెరిగిన వాడిగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తూ ఇక్కడి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానన్నారు..ప్రజా జీవితంలో ఉంటూ ప్రజా సేవ చేస్తున్న ఇతర పార్టీలో నుండి నేడు కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి స్వాగతిస్తున్నానన్నారు.. ఈరోజు నుంచి వారు కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో సభ్యులుగా ఉంటారని అన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువేస్తూ ఇప్పటి వరకు పార్టీకి కష్టపడుతూ పార్టీకి పట్టుకొమ్మలా ఉన్నటువంటి నాయకత్వానికి అండ దండుగా ఉంటూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రుద్రంగి మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు..పాత కొత్త అనే తేడా లేకుండా అందరూ పనిచేయాలని గతంలోని గెలుపు కోసం కష్టపడ్డ వారి సముచిత స్థానం ఉంటుందని అన్నారు.. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, మణిపూర్ నుంచి ముంబై వరకు సుమారు పదివేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ ఈ దేశంలో ఉన్న పలు సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి వస్తున్న రాహుల్ గాంధీకి అండగా ఉండాలన్నారు..ప్రజా వ్యతిరేక విధానాలు ఆలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని కేంద్రంలో గద్దె దించి ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.. 2014 సంవత్సరంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో ఉన్న సిలిండర్ ధరను నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంలో అందజేస్తున్నామన్నారు..కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు పెంచి సామాన్యులపై పెనుబారం మోపిందన్నారు.. ఆనాడు లీటర్ పెట్రోల్ ధర 60 రూపాయలు ఉంటే నేడు 100కు పైకి పెంచినది బిజెపి అన్నారు..కేంద్రంలో బిజెపి చేసిన తప్పుని రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని లక్ష ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసిందని ప్రశ్నించే గొంతుకలను తెలంగాణలో బీఆర్ఎస్ అణచివేసినట్లుగానే కేంద్రంలో బిజెపి అణచివేసింది అన్నారు రాహుల్ గాంధీని లోక్ సభ నుండి సస్పెండ్ చేశారని,ఆయన ఇంటిని ఖాళీ చేయించారని గుర్తు చేశారు..రానున్న రోజుల్లో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెడతారని అన్నారు.. ప్రశ్నించే గొంతుకలపై ఈడి సిబిఐలతో దాడులు చేయిస్తుందన్నారు..పేద ప్రజల కోసం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారెంటీలను అమలు చేస్తుందని మొన్న తుక్కుగూడ సభలో చెప్పమన్నారు.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు నాకు కృషి చేయాలి అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సత్వరమే పరిష్కరించాలి

- నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు చేయాలి
- పాఠశాలలో మౌళిక వసతుల పనులు పూర్తి చేయాలి
- వడదెబ్బల నియంత్రణ చర్యలు చేపట్టాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) : పక్కా ప్రణాళికతో తాగునీటి సరఫరా చేపట్టాలని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌళిక వసతుల ఏర్పాటుపై, వడదెబ్బ తగలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ వేసవికాలం పూర్తి చేసుకొని వర్షాలు పడే వరకు త్రాగునీటి సరఫరా అంశంపై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో త్రాగునీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక, నీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలు, నీటి పునరుద్ధరణ వివరాలు తెలియజేయాలని అన్నారు. తాగునీటి సంబంధించి ప్రజలు ఎక్కడ ఆందోళనలు చేయాల్సిన అవసరం లేకుండా చూసుకోవాలని తెలిపారు. వేసవి కాలంలో తాగునీటి సరఫరాకు సంబంధించి అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని, ఇటీవల సామాజిక మాధ్యమాల్లో, వార్తా పత్రికలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందుల గురించి వచ్చిన అంశాలను, వాటికి గల కారణాలు, ఆ సమస్యలను పరిష్కరించిన తీరు వివరాలను సీఎస్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి జిల్లాలో తాగునీటి సరఫరాకు సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకమైన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, క్షేత్ర స్థాయిలో వచ్చే ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి రెగ్యులర్ ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని అన్నారు. పట్టణాలలో ఏర్పడిన నూతన కాలనీలు, టెయిల్ ఎండ్ ప్రాంతాలు త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, పట్టణాలలో గ్రామాలలో తాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, తాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తి స్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సీఎంఆర్ రా రైస్ డెలివరీ పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు అంశాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధర పై పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు అంశంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే త్వరితగతిన సంబంధిత రైతుకు చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలకు కనీస మౌలిక సదుపాయాల ఏర్పాటు పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. తాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్ మేజర్ మరమ్మత్తులు తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు. వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వడ దెబ్బకు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రతపై ప్రజలను అప్రమత్తం చేస్తూ అన్ని ప్రాంతాలలో ఆశ, ఏఎన్ఎంలవద్ద, ప్రతీ కార్యాలయాలు, ముఖ్య ప్రాంతాలలో ఓఆర్ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచామని, ప్రతీ మండలంలో ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు దివాకర, పి.రాంబాబు, సంబందిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

**జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్**



హుజురాబాద్: హుజురాబాద్ పట్టణంలో గురువారం జరిగే మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతోత్స వేడుకలను విజయవంతం చేయాలని జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిమ్న జాతి బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికై దేశంలో మూఢ నమ్మకాలను పారదోలి ప్రజలను జాగృతం చేస్తూ పూలే తన జీవితాంతం పోరాడారని తెలిపారు. మహాత్ముని 198వ జయంతోత్సవ వేడుకలకు నియోజకవర్గ స్థాయి ప్రజాసంఘ నాయకులు, పూలే అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఖలీద్ హుస్సేన్, పూలే విగ్రహ కమిటీ అధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య, పూలేకమిటీ ఉపాధ్యక్షుడు ఇప్పలపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న హుండీ ఆదాయం రూ 1.27 కోట్లు

వేములవాడ, ఎప్రిల్ 10, (ప్రజాజ్యోతి): వేములవాడ రాజన్న ఆలయ 15 రోజుల హుండీ ఆదాయం లెక్కింపు బుధవారం నిర్వహించారు. ఈ లెక్కింపులో 1 కోటి,27లక్షల,78 వేల 950 రూపాయిలు, బంగారం 90 గ్రాములు, వెండి 9కిలోల 800గ్రాములు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ లెక్కింపు ఆలయ ఈఓ డి.కృష్ణప్రసాద్, కరీంనగర్ ఏసీ కార్యాలయం పరిశీలకులు సత్యనారాయణ, ఆలయ ఏఈవోలు పర్యవేక్షించారు. ఆలయ ఉద్యోగులతో పాటుగా శివరామకృష్ణ భజన మండలి వారు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ న్యాతరి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్ ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి) జనం సాక్షి సీనియర్ జర్నలిస్ట్ న్యాతరి శ్రీనివాస్ 50 వ జన్మదిన వేడుకలను బుధవారం సుల్తానాబాద్ జర్నలిస్టులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు లు మాట్లాడుతూ న్యాతరి శ్రీనివాస్ రానున్న రోజులలో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు టీ కే శ్రీనివాస్, సాదుల సుగుణాకర్ మంద నాగార్జున, అడ్డగుంట రాజేందర్ గౌడ్, పెగడ చందు, కల్లేపల్లి దేవేందర్, మంథని రమేష్, ముంజ శ్రీనివాస్. చందర్ పురం రమణ సంకనపల్లి లక్ష్మణ్, ఆరేపల్లి హనుమంతు తో పాటు పలువురు పాల్గొన్నారు.





## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 10: ఓదెల మండలం, పొత్కపల్లి లో రంజాన్ పర్వదినం సందర్భంగా ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు ప్రతి ఏటా నిర్వహించే విధంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన అనంతరం ముస్లిం సోదరులకు, సోదరిమణులకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, సోదరులు,కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 21వార్డ్ అధ్యక్షురాలు గా నక్క రేణుకా నియామకం

జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత...

సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కామునివనిత ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణ అధ్యక్షురాలు వెలుముల స్వరూప ఆధ్వర్యంలో 21వ వార్డులో మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నక్క రేణుక ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ వేముల రవి , కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మడుపు శ్రీదేవి,టౌన్ ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, కోడం సుధా ,త్రివేణి జ్యోతి స్వప్న పద్మ, లలిత, సరస్వతి, సునీత, రుచిత, లత పాల్గొన్నారు.